విషయ సూచిక:

• పరిచయము
• 1 వ భాగం:  దౌర్బల్యము
• 2 వ భాగం:  విమోచనము
• తండ్రియైన దేవుడు
• కుమారుడు దేవుడు
• పరిశుద్ధాత్మయైన దేవుడు
• పరిశుద్ధ సంస్కారములు
• పరిశుద్ధ జ్ఞాన స్నానం (బాప్తీస్మము)
• పరిశుద్ధ ప్రభుని భోజనం
• 3 వ భాగం: కృతజ్ఞత
• పది ఆజ్ఞలు
• ప్రభువు నేర్పిన ప్రార్థన (ప్రభు ప్రార్థన)

పరిచయము:

జర్మనీలోని పలాటినేట్ రాష్ట్రభాగమును పరిపాలించిన ఎలెక్టర్ ఫ్రెడరిక్ III(1559 నుండి 1576 వరకు) యొక్క అభ్యర్థన మేరకు జర్మనీలోని హైడెల్బర్గ్ నగరంలో 'హైడెల్బర్గ్ ప్రశ్నావళి'(1563) కూర్చబడింది. యువతకు బోధించడానికి ఒక నూతన ప్రశ్నావళి సాధనముగా, ప్రాంతీయ సంఘాలలో బోధించడానికి మార్గదర్శకముగా మరియు పలాటినేట్ లోని అనేక సంస్కరణోద్యమ వర్గాలలో ఒక ఐక్యతా ప్రతిపాదనా నమూనాగా ఉద్దేశించబడినది. పూర్వపు సాంప్రదాయము జకారియాస్ ఉర్సినస్ మరియు కాస్పర్ ఒలేవియనస్‌లను ప్రశ్నావళి గ్రంథము యొక్క సహ రచయితలుగా పేర్కొంది, అయితే ఈ ప్రయుక్తి వాస్తవానికి దైవజనులు మరియు విశ్వవిద్యాలయ వేదాంతవేత్తల బృందం ఫ్రెడెరిక్ యొక్క శ్రద్ధగల పర్యవేక్షణలో చేసిన పని.  ఉర్సినస్ బహుశా జట్టులో ప్రాథమిక రచయితగా పనిచేసి యుండవచ్చును మరియు ఒలేవియనస్ తక్కువ పాత్రను కలిగి ఉన్నాడు.  జనవరి 1563 లో హైడెల్బర్గ్‌లోని సినాడ్ చేత ఈ ప్రశ్నావళి ఆమోదించబడింది. రెండవ మరియు మూడవ జర్మన్ ప్రతిని, ప్రతి ఒక్క చిన్న చేర్పులతో పాటు లాటిన్ అనువాదం అదే సంవత్సరం హైడెల్బర్గ్‌లో ప్రచురించబడింది.  మూడవ ప్రతి 1563 నవంబర్ 15 నాటి పాలటినేట్ సంఘ క్రమంలో చేర్చబడింది, ఆ సమయంలో ప్రశ్నోత్తరాలను యాభై రెండు విభాగాలుగా లేదా  దైవ'దినము'లుగా విభజించారు, తద్వారా సంవత్సరంలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఆరాధన సమయంలో ఒక దైవ'దినము' వివరించబడుతుంది.

డార్ట్ సినాడ్ 1619 లో హైడెల్బర్గ్ ప్రశ్నోత్తరాలకు ఆమోదం తెలిపింది, మరియు ఇది త్వరలోనేసంస్కరించబడిన ప్రశ్నోత్తరాలను మరియు ఒప్పుకోలు యొక్క అత్యంత క్రైస్తవ మతంగా మారింది.  ఇది అనేక ఐరోపా, ఆసియా మరియు ఆఫ్రికన్ భాషలలోకి అనువదించబడింది మరియు ఇప్పటికీ సంస్కరణ కాలం యొక్క విస్తృతంగా ఉపయోగించబడుతున్న మరియు హృదయపూర్వకంగా ప్రశంసించబడిన ప్రశ్నావళి.

ప్రశ్నావళి యొక్క ఈ అనువాదంలో ఫుట్‌నోట్ చేయబడిన బైబిల్ సూచనలు చాలావరకు ప్రారంభ జర్మన్ మరియు లాటిన్ సంచికలలో చేర్చబడ్డాయి, అయితే ఖచ్చితమైన ఎంపికను క్రిస్టియన్ రిఫార్మడ్ సంఘం యొక్క సినాడ్ 1975 ఆమోదించింది.

***దైవ'దినం'-1***

**ప్రశ్నోత్తరము-1**

ప్ర) మీ జీవన్మరణములలో మీ యొక్క ఏకైక ఆదరణ ఏమిటి?

స) నేను నా సొంతము కాదు[1] కానీ జీవన్మరణములలో, దేహము మరియు ఆత్మ క్రీస్తునకు సంబంధించినది- [2] నా నమ్మదగిన రక్షకుడు యేసుక్రీస్తు[3] ఆయన తన విలువైన రక్తముతో నా పాపములన్నింటికీ పూర్తిగా విలువ చెల్లించెను,[4] మరియు అపవాది యొక్క దౌర్జన్యము నుండి నన్ను విడిపించెను.[5] ఆయన నన్ను నిత్యము గమనించును[6] పరమ తండ్రి చిత్తము లేకుండ నా తల నుండి ఒక వెంట్రుక అయినను నేల రాలదు;[7] నిజానికి, సమస్తమును సమకూడి నా యొక్క రక్షణ కొరకై పనిచేయగలనవు.[8] నేను ఆయనకు చెందినవాడను గనుక క్రీస్తు, తన పరిశుద్ధాత్మ ద్వారా నిత్యజీవమును నాకు మాటగా ఇచ్చెను.[9] మరియు ఇప్పటి నుండి ఆయన కొరకై జీవించుటకు నాకు హృదయపూర్వక సిద్ధపాటును, తలంపును ఇచ్చును .[10]

[1] 1 కొరింథి 6:19-20

[2] రోమా 14:7-9

[3] 1 కొరింథి. 3:23; తీతు 2:14

[4] 1 పేతురు 1:18-19; 1 యోహాను1:7-9; 2:2

[5] యోహాను 8:34-36; హెబ్రీ 2:14-15;
1 యోహాను 3:1-11

[6] యోహాను 6:39-40; 10:27-30; 2 థెస్స. 3:3;
1 పేతురు. 1:5

[7] మత్తయి 10:29-31; లూక 21:16-18

[8] రోమా 8:28

[9] రోమా 8:15-16; 2 Cor. 1:21-22; 5:5;
ఎఫెసీస్ 1:13-14

[10] రోమా8:1-17

**ప్రశ్నోత్తరము-2**

ప్ర) జీవన్మరణములయందు ఆనందకర స్వంతనము కొరకు మీరు తెలుసుకోవలసినది ఏమిటి?

స) మూడు విషయాలు:

మొదట, నా పాప మరియు దురవస్థ ఎంత గొప్పవి; [1]

రెండవది, నా పాపములు మరియు దురవస్థల నుండి నేను ఎలా విముక్తి పొందాను; [2]

మూడవది, అటువంటి విమోచనము కోర్కై నేను దేవునికి ఎలా కృతజ్ఞతలు తెలుపుచున్నాను .[3]

[1] రోమా 3:9-10; 1 యోహాను 1:10

[2] యోహాను 17:3; అపో॥కా 4:12; 10:43

[3] మత్తయి 5:16; రోమా 6:13; ఎఫెసీ 5:8-10; 2 తిమోతి. 2:15; 1 పేతురు. 2:9-10

- **మొదటి భాగం: దురవస్థ**

***దైవ'దినం' - 2***

**ప్రశ్నోత్తరాలు- 3**
ప్ర) మీ దురవస్థను మీరు ఏ విధముగా తెలుసుకుంటారు?
స) దేవుని ధర్మశాస్త్రం నాకు భోధిస్తుంది.[1]
[1]. రోమా. 3:20; 7:7-25

**ప్రశ్నోత్తరము- 4**
ప్ర) దేవుని ధర్మశాస్త్రం మనలను ఏమి ఆజ్ఞాపిస్తుంది?
స) క్రీస్తు దీనిని మత్తయి 22: 37-40 లో వివరించెను
"అందుకాయన నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే.[1] ఇది ముఖ్య మైనదియు మొదటిదియునైన ఆజ్ఞ.
నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే.[2]
ఈ రెండు ఆజ్ఞలు ధర్మ శాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమై యున్నవని అతనితో చెప్పెను."
[1] ద్వితీ. 6:5
[2] లేవీ. 19:18

**ప్రశ్నోత్తరము- 5**
ప్ర) మీరు వీటిలో ఖచ్చితంగా జీవించగలరా?
స) లేదు[1]
• దేవునిని మరియు నా పొరుగువారిని ద్వేషించడం నాకు సహజ ప్రవృత్తి .2
[1] రోమా. 3:9-20, 23; 1 యోహాను 1:8, 10
[2] ఆది. 6:5; యిర్మియా. 17:9; రోమా. 7:23-24; 8:7; ఎఫెస్సీ. 2:1-3; తీతు 3:3

***ద్వైవ'దినము'- 3***
**ప్రశ్నోత్తరము- 6**
ప్ర) దేవుడు ప్రజలను అంత చెడుగా మరియు మూర్కమైన వారిగా సృష్టించాడా?
ఎ. లేదు.
దేవుడు వారిని ఉత్తమముగాను[1], మరియు తన స్వరూపమందు సృష్టించారు [2] , అనగా యథార్థమైన నీతియు మరియు పరిశుద్ధతగల వారుగా చేసెను.[3]
తద్వారా వారు తమ సృష్టికర్తయైన దేవునిని నిజముగా తెలుసుకొనవచ్చును[4], హృదయపూర్వకంగా ఆయనను ప్రేమించవచ్చును మరియు దేవునితో శాశ్వతమైన ఆనందంతో జీవించుచూ, ఆయనను స్తుతించి మహిమపరచగలరు [5]

[1] ఆది. 1:31
[2] ఆది. 1:26-27
[3] ఎఫెస్సీ. 4:24
[4] కొలస్సీ. 3:10
[5] కీర్తన. 8

**ప్రశ్నోత్తరము- 7**
ప్ర) అలాగైతే ఈ అవినీతి మానవ స్వభావం ఎక్కడ నుండి వచ్చెను?
స) పరమందు మన మొదటి తల్లిదండ్రులైన ఆదాము మరియు అవ్వ యొక్క అవిధేయత మరియు పతనము[1]. ఈ పతనం మన స్వభావమును విషపూరితము చేసింది[2] తద్వారా మనమందరము పాపపు స్థితిలో గర్భం ధరించి జన్మించాము.[3]

[1] ఆది. 3
[2] రోమా 5:12, 18-19
[3] కీర్తనలు. 51:5

**ప్రశ్నోత్తరము- 8**
ప్ర) కాని మనం ఏ మంచియు చేయక కేవలం దుష్టత్వం వైపు నడిచేంత అవినీతిపరులమా ? మరియు అన్ని చెడు వైపు మొగ్గు చూపుతున్నారా?
స) అవును,[1] దైవాత్మ ద్వారా తిరిగి జన్మించేంత వరకు[2].

[1] ఆది 6:5; 8:21; యోబు14:4; యెషయా53:6
[2] యోహాను 3:3-5

***దైవ 'దినము'- 4***
**ప్రశ్నోత్తరము 9**
ప్ర) మనము అనుసరించలేని ఆయన ధర్మశాస్త్రమును ఆజ్ఞాపించుట ద్వారా దేవుడు మనకు అన్యాయం చేస్తున్నాడా?
స) లేదు, దేవుని ధర్మశాస్త్రమును అనుసరించగల సామర్ధ్యముతో మానవులను సృష్టించాడు[1].అయితే, వారు బుద్ధిపూర్వక అవిధేయతలో[2] అపరాధి ద్వారా రెచ్చగొట్టబడి[3], తమను మరియు తమ తరువాతి తరమువారి పరలోక వరములను దొంగిలించారు.[4]

[1] ఆది. 1:31; ఎఫెసీ. 4:24
[2] ఆది. 3:6
[3] ఆది 3:13; యోహాను 8:44
[4] రోమా. 5:12, 18, 19

**ప్రశ్నోత్తరము 10**
ప్ర) ఇటువంటి అవిధేయతను మరియు శిక్షకు లోబడని తిరుగుబాటును దేవుడు అనుమతిస్తాడా?
స) ఖచ్చితముగా కాదు మన జన్మతహ పాపములను బట్టి, అలాగే మన వ్యక్తిగత పాపములను బట్టి దేవుడు ప్రచండమైన ఆగ్రహమును కలిగియున్నాడు.
న్యాయాధిపతిగా ఆయన వారిని ఇప్పుడూ ఎల్లపుడూ శిక్షిస్తాడు[1],
వాక్యము తెలియచేసిన విధముగా:
"ధర్మశాస్త్రగ్రంథమందు వ్రాయబడిన విధులన్నియుచేయుటయందు నిలుకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు"[2]

[1] నిర్గమ. 34:7; కీర్తన. 5:4-6; నెహెమ్యా1:2;
రోమా 1:18; ఎఫెసీ. 5:6; హెబ్రీ 9:27
[2] గలతీ 3:10; ద్వితీ. 27:26

**ప్రశ్నోత్తరము -11**
ప్ర. అయితే దేవుడు కరుణామయుడు కాదా?
స) దేవుడు ఖచ్చితముగా కరుణగలవాడే,[1]
కానీ నీతిమంతుడు కూడా[2]
దైవనీతి, సర్వోన్నత మహిమకు వ్యతిరేకముగా ఉన్న పాపమును అంతే అత్యున్నతమైన దండనము చేత శిక్షించబడును- శరీరం మరియు ఆత్మ శాశ్వతమైన శిక్షకు లోనగును.[3]
[1] నిర్గమ. 34:6-7; కీర్తన. 103:8-9
[2] నిర్గమ 34:7; ద్వితీయ 7:9-11; కీర్తనలు. 5:4-6;
హెబ్రీ 10:30-31
[3] మత్తయి25:35-46

***<u>రెండవ భాగం: విముక్తి</u>***

***దైవ'దినము'**- 5*
**ప్రశ్నోత్తరము- 12**
ప్ర. దేవుని న్యాయతీర్పు ప్రకారం
మనము ఇప్పటికీ ఎప్పటికీ శిక్షకు అర్హులము:
ఈ శిక్ష నుండి మనము ఏవిధంగా తప్పించుకొని దేవుని అనుగ్రహానికి తిరిగి ఎలాగున రాగలము?
స) దేవుడు ఆయన నీతి సంతృప్తి పరచబడవలెనని కోరుచున్నాడు[1] కావున మన ద్వారా లేదా మరియొకరి ద్వారా న్యాయము పరిపూర్ణముగా చెల్లించబడాలి[2].
[1] నిర్గమ. 23:7; రోమా 2:1-11
[2] యెషయ 53:11; రోమా. 8:3-4

**ప్రశ్నోత్తరాము- 13**
ప్ర. మనము ఈ క్రయధనమును చెల్లించగలమా?
స) ఖచ్చితంగా చెల్లించలేము.
వాస్తవానికి, మనము దినదినము ఈ ఋణమును పెంచుతూన్నాము.[1]
[1] మత్తయి. 6:12; రోమా 2: 4-5

**ప్రశ్నోత్తరము - 14**
ప్ర) మన కొరకు వేరే జీవులు ఈ క్రయధనమును చెల్లించవలెను?
స) లేదు
మొదటగా దేవుడు మనుషుల దోషము వలన ఇతర జీవులను శిక్షించడు[1]. అదీగాక, ఏ ప్రాణియు కూడా పాపానికి వ్యతిరేకంగా ఉన్న దేవుని ఉగ్రతా భారమును భరించి పాపము నుండి విడుదలను అందించలేదు[2].
[1] యెహెజ్కేలు18: 4, 20; హెబ్రీ. 2: 14-18
[2] కీర్తనలు 49: 7-9; 130: 3

**ప్రశ్నోత్తరము- 15**
ప్ర) అలాగైతే ఎటువంటి మధ్యవర్తి మరియు విమోచకుని కొరకు ఎదురుచూడాలి?

స) ఎవరైతే నిజమైన [1] మరియు నీతిమంతుడైన [2] మానవుడో, అదే సమయంలో అన్ని జీవుల కంటే శక్తిగలవాడో, అంటే నిజమైన దేవుడై ఉన్నవాడు[3]

[1] రోమా. 1: 3; 1 కొరింధి. 15:21; హెబ్రీ. 2:17

[2] యెషయ. 53: 9; 2 కొరిం. 5:21; హెబ్రీ. 7:26

[3] యెషయ. 7:14; 9: 6; యిర్మీయా 23: 6;

***దైవ'దినము'- 6***

**ప్రశ్నోత్తరము- 16**

ప్ర) మధ్యవర్తి ఎందుకు సత్యమైన మరియు నీతిమంతుడైన మానవునిగా ఉండాలి?

స) దేవుని న్యాయము ఆజ్ఞాపిస్తుంది,
పాపములు కూడిన మానవ స్వభావం, ఆ
పాపము కొరకు విలువ చెల్లించాలి;[1]
కానీ పాపముతో నిండిన మానవుడు ఇతరుల కొరకు ఎన్నటికీ క్రయధనమును చెల్లించలేడు.[2]

[1] రోమా. 5:12, 15; 1 కొరింధి. 15:21; హెబ్రీ. 2: 14-16

[2] హెబ్రీ. 7: 26-27; 1 పేతురు. 3:18

**ప్రశ్నోత్తరాలు- 17**

ప్ర) మధ్యవర్తి నిజమైన దేవుడిగా కూడా ఎందుకు ఉండాలి?

స). కాబట్టి మధ్యవర్తి,
అతని దైవత్వం యొక్క శక్తి ద్వారా,
అతని మానవత్వంలో దేవుని ఉగ్రతా భారమును భరించగలిగి మన కొరకు నీతిని మరియు జీవమును మరలా మనకు పునరుద్ధరించును. [1]

[1] యెషయ 53; యోహాను 3:16; 2 కొరింధి 5:21

**ప్రశ్నోత్తరము- 18**

ప్ర) అప్పుడైతే నిజమైన దేవుడును, అదే సమయంలో
సత్యమైన మరియు నీతిమంతుడై మానవుడైన ఈ మధ్యవర్తి ఎవరు-?

స) ఎవరు మనకు పూర్తి విడుదలను మరియు దేవునితో సంబంధమును సరిచేసెనో[1] ఆయనే, మన ప్రభువైన యేసుక్రీస్తు[2]

[1] 1 కొరింధి 1:30

[2] మత్తయి 1: 21-23; లూకా 2:11; 1 తిమోతి. 2: 5

**ప్రశ్నోత్తరము- 19**

ప్ర) మీకు అది ఏ విధముగా తెలుస్తుంది?

స) పరిశుద్ధ సువార్త నాకు తెలియజేయును.
దేవుడు పరలోకమందు ఇప్పటికే సువార్తను వెల్లడించడం ప్రారంభించాడు[1]. దేవుడు దానిని పరిశుద్ధుల[2] ద్వారా మరియు ప్రవక్తల ద్వారా[3] దానిని ప్రకటించాడు మరియు క్రతువుల ద్వారా

ధర్మశాస్త్ర ఆచారముల ద్వారా దానిని ముందుగా తెలియ పరిచారు[4]. చివరకు తన ప్రియ కుమారుని ద్వారా దేవుడు దానిని నెరవేర్చాడు[5].

[1] ఆది. 3:15

[2] ఆది 22:18; 49:10

[3] యెషయ 53; యిర్మియా:5-6; మీకా. 7:18-20; అపో.కార్మ 10:43; హెబ్రీ 1:1-2

[4] లేవీ. 1-7; యోహాను 5:46; హెబ్రీ 10:1-10

[5] రోమా 10:4; గలతి 4:4-5; కొలస్సీ 2:17

**ప్రైవ'దినము'- 7**

**ప్రశ్నోత్తరము- 20**

ప్ర) ఆదాము ద్వారా తప్పిపోయిన విధముగా జనులు తిరిగి క్రీస్తు ద్వారా రక్షించబడ్డారా?

స) లేదు

క్రీస్తు యందు నిజ విశ్వాసముతో క్రీస్తులో అంటుకట్టబడి, ఆయన ద్వారా వచ్చే మేళ్ళను అంగీకరించెదరో వారు మాత్రమే రక్షించబడతారు[1]

[1] మత్తయి. 7:14; యోహాను 3:16, 18, 36;
రోమా 11:16-21

**ప్రశ్నోత్తరము- 21**

ప్ర. నిజమైన విశ్వాసం అంటే ఏమిటి?

స) నిజమైన విశ్వాసం, కేవలం దేవుని వాక్యములో బయలుపరచిన సత్య జ్ఞానము మాత్రమే కాక దానిపై పూర్తి నమ్మకం కలిగియుండుట;[1]

దేవుడు ఉచితముగా సువార్త మూలముగా[4], పరిశుద్ధాత్మ నాలో[3] ఇచ్చిన హృదయపూర్వక విశ్వాసము.[2] ఇది ఇతరులకు మాత్రమే కాదు నాకు కూడా[5]. పాప క్షమాపణ, పరలోక నీతిమత్వం మరియు రక్షణ[6] అనునవి క్రీస్తు యొక్క మహా కృపన ద్వారా మాత్రమే అనుగ్రహించబడినవి[7].

[1] యోహాను 17:3, 17; హెబ్రీ 11:1-3; యాకోబు 2:19

[2] రోమా 4:18-21; 5:1; 10:10; హెబ్రీ 4:14-16

[3] మత్తయి 16:15-17; యోహాను 3:5; అపో.కార్య 16:14

[4] రోమా 1:16; 10:17; 1 కొరింధీ. 1:21

[5] గలతి. 2:20

[6] రోమా 1:17; హెబ్రీ 10:10

[7] రోమా 3:21-26; గలతి 2:16; ఎఫెసీ 2:8-10

**ప్రశ్నోత్తరము-** 22

ప్ర) అలాగైతే ఒక క్రైస్తవుడు దేనిని విశ్వసించాలి?

స) సువార్తలో మనకు వాగ్దానం చేయబడినవన్నియు[1]

మన సార్వత్రిక సూత్రాలు మరియు వివాదరహిత క్రైస్తవ విశ్వాసము ద్వారా మనకు బోధించబడిన సారాంశం.

[1] మత్తయి 28: 18-20; యోహాను 20: 30-31

**ప్రశ్నోత్తరము**- 23

ప్ర) ఈ సూత్రాలు ఏమిటి?

స)పరలోక భూలోకములకును, దృశ్యాదృశ్యములైన అన్నిటికిని సృష్టికర్తయగు సర్వశక్తిగల తండ్రియైన ఒక్కడే దేవుని నమ్ముచున్నాను. దేవుని అద్వితీయ కుమారుడును ఒక్కడే ప్రభువునైన యేసుక్రీస్తును నమ్ముచున్నాను.

ఆయన అన్ని లోకములకన్న ముందు, తన తండ్రినుండి జన్మించినవాడును, దేవుని నుండి దేవుడును, వెలుగు నుండి వెలుగును, నిజమైనదేవుని నుండి నిజమైన దేవుడును, సృజింపబడక జన్మించినవాడును, తండ్రితో ఏకత్వము గలవాడునైయున్నాడు.

సమస్తమును ఆయన మూలముగా కలిగెను. ఆయన మనుష్యులమైన మన కొరకును, మన రక్షణ కొరకును, పరలోకమునుండి దిగివచ్చి, పరిశుద్ధాత్మ వలన కన్యయగు మరియయందు శరీరధారియై, మనుష్యుడాయెను. ఆయన మనకొరకు పొంతి పిలాతు కాలమందు సిలువ వేయబడెను. ఆయన బాధపడి పాతిపెట్టబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున తిరిగి లేచి, పరలోకమునకెక్కి, తండ్రి కుడిచేతివైపున కూర్చుండియున్నాడు. ఆయన సజీవులకును, మృతులకును తీర్పుతీర్చుటకు మహిమతో తిరిగివచ్చును. ఆయన రాజ్యమునకు అంతము లేదు. పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను.

ఆయన ప్రభువును, జీవమిచ్చువాడును, తండ్రి నుండియు కుమారునినుండియు, బయలుదేరువాడును, తండ్రితోను, కుమారునితోను కూడ ఆరాధింపబడి, మహిమ పొందువాడును, ప్రవక్తల ద్వారా పలికినవాడునై యున్నాడు.

మరియు సార్వత్రికమును, అపోస్తలికమునైన ఒక్కటే పరిశుద్ధ సంఘమును నమ్ముచున్నాను. పాపవిమోచనము కొరకైన ఒక్కటే బాప్తీస్మమును ఒప్పుకొనుచున్నాను. మృతుల పునరుత్థానము కొరకును, రాబోవు యుగము యొక్క జీవము కొరకును ఎదురుచూచుచున్నాను. ఆమేన్.

## ***<u>రెండవ భాగం: విముక్తి</u>***

***దైవ"దినము"- 8***

**ప్రశ్నోత్తరము**- 24

ప్ర) ఈ సూత్రాలు ఎలా విభజించబడ్డాయి?

స) మూడు భాగాలుగా:

తండ్రియైన దేవుడు మరియు మన సృష్టి;

కుమారుడైన దేవుడు మరియు మన విమోచనము;

పరిశుద్ధాత్ముడైన దేవుడు మరియు మన శుద్ధీకరనము.

**ప్రశ్నోత్తరము**- 25

ప్ర) ఒకే ఒక దైవము ఉన్నపుడు[1] తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ అను ముగ్గురిని గురించి ఎందుకు మాట్లాడతారు?

స) ఎందుకంటే దేవుడు తన వాక్యములో తననుతాను ఆ విధముగానే బయలుపరచాడు[2] ఈ ముగ్గురు విభిన్న వ్యక్తులు కాదు వారు ఒకే, నిజమైన, శాశ్వతమైన దేవుని స్వరూపం.

[1] ద్వితీయ 6:4; 1 కొరింధి. 8:4, 6

[2] మత్తయి 3:16-17; 28:18-19; లూకా 4:18 (యెషయా 61:1); యోహాను 14:26; 15:26; 2 కొరింధి 13:14; గలతి 4:6; తీతు 3:5-6

***ప్రభువ"దినము"- 9***
**ప్రశ్నోత్తరాలు- 26**
ప్ర) "పరలోక భూలోకములకును, దృశ్యాదృశ్యములైన అన్నిటికిని సృష్టికర్తయగు సర్వశక్తిగల తండ్రియైన ఒక్కడే దేవుని నమ్ముచున్నాను" అని మీరు చెప్పినప్పుడు దేనిని నమ్ముచున్నారు?
స) మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క పరలోకపు తండ్రి,
ఎవరు శూన్యం నుండి పరలోక భూలోకములను సృష్టించారో, మరియు పరలోకపు చిత్తము కలిగి మరియు ముందు చూపు ద్వారా వానిలో ప్రతిదానిని సృజించారో[1], ఎవరు ఇప్పటికీ వాటిపై ఆధిపత్యముతోమరియు పరిపాలిస్తున్నారో[2] ఆయనే నా దేవుడు మరియు తండ్రి, కుమారుడైన క్రీస్తు మూలముగా[3] నేను దేవునియందు ఎంతో నమ్మిక ఉంచుతాను, నేను సందేహపడను నా శరీరాత్మల కొరకై ఏది అవసరమో దానిని ఆయన సమకూర్చుతారు[4]. ఈ విచారకరమైన ప్రపంచంలో ఆయన ఏ కష్టాన్ని నాపైకి పంపుతాడో దానిని నాకు మేలుగా మార్చును[5].
దేవుడు దీన్ని చేయగలడు ఎందుకంటే అతను సర్వశక్తిమంతుడైన దేవుడు[6] మరియు ఆయన నమ్మకమైన తండ్రి కాబట్టి దీన్ని చేయాలనుకుంటున్నాడు[7].
[1] ఆది 1-2; నిర్గమ 20:11; కీర్తనలు 33:6; యషయ 44:24; అపో.కార్య 4:24; 14:15
[2] కీర్తనలు 104; మత్తయి6:30; 10:29; ఎఫెసీ్స 1:11
[3] యోహాను1:12-13; రోమా 8:15-16; Gal. 4:4-7; ఎఫెసీ్స1:5
[4] కీర్తనలు 55:22; మత్తయి 6:25-26; లూకా 12:22-31
[5] రోమా 8:28
[6] ఆది. 18:14; రోమా 8:31-39
[7] మత్తయి 7:9-11

***ప్రభువ"దినము"- 10***
**ప్రశ్నోత్తరము- 27**
ప్ర) దేవుని చిత్తము ద్వారామీకు ఏమి అర్థమైంది?
స) సర్వశక్తిమంతుడైన దేవుడు[1] మరియు నిత్యత్వ శక్తిగలిగియుండెను పరలోకము, భూమియు మరియు అన్ని జీవులను, దీని ద్వారా తన హస్తములతో ఆదరించును.[2] పచ్చదనం మరియు పచ్చిక లేకపోవడం, వర్షం మరియు కరువు, ఫలవంతమైన మరియు సన్నని సంవత్సరాలు, ఆహారం మరియు దాహము,ఆరోగ్యం మరియు అనారోగ్యం, సమృద్ధి మరియు పేదరికం[3] ఇవన్నియు నిజానికి మనము ఎంచుకొని వలన కలిగినవి కాదు[4] అవి మన తండ్రి అనుగ్రహించినవి.[5]
[1] యిర్మీయ 23:23-24; అపో.కార్య:24-28
[2] హెబ్రీ:3
[3] యిర్మీయ 5:24; అపో.కార్య 14:15-17/a; యోహాను 9:3; సామెతలు 22:2
[4] సామెతలు16:33
[5] మత్తయి 10:29

**ప్రశ్నోత్తరాలు 28**
ప్ర) ఏ విధముగా దేవుని సృష్టి మరియు చిత్తప్రకారమైన జ్ఞానము మనకు సహాయం చేయును?
స) విషయాలు మనకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు మనం సహనంతోను,[1] విషయాలు సానుకూలముగా జరిగినప్పుడు కృతజ్ఞతాపూర్వకముగా[2] మరియు భవిష్యత్తును బట్టి మనము విశ్వాసించగల మన తండ్రి మరియు దేవునియందు నమ్మకమును కలిగియుండగలము. సృష్టిలో ఏదియు మనల్ని ఆయన ప్రేమ నుండి వేరు చేయలేదు.[3] అన్ని జీవులు సంపూర్ణంగా దేవుని చేతిలో ఉన్నాయి. ఆయన చిత్తము లేకుండా ఎవరూ కదలలేరు లేదా దేనినీ కదల్చలేరు. [4]

[1] యోబు1:21-22; యాకోబు 1:3

[2] ద్వితీ. 8:10; 1 థెస్స 5:18

[3] కీర్తన. 55:22; రోమా. 5:3-5; 8:38-39

[4] యోబు 1:12; 2:6; సామెతలు. 21:1;

## • ***కుమారుడైన దేవుడు***

***ధైవ"దినం"- 11***
**ప్రశ్నోత్తరము- 29**
ప్ర) దేవుని కుమారుడిని "రక్షకుడు" అని అర్ధం వచ్చేలా "యేసు" అని ఎందుకు పిలుస్తారు?
స) ఎందుకంటే అతడు మన పాపముల నుండి మనలను రక్షిస్తాడు[1] మరియు ఎందుకంటే మోక్షాన్ని ఎక్కడా వెతకలేము మరియు మరెవరిలోనూ కనుగొనలేము[2]

[1] మత్తయి 1:21; హెబ్రీ. 7:25

[2] యషయ 43:11; యోహాను 15:5; అపో.కార్య 4:11-12; 1 తిమోతి. 2:5

**ప్రశ్నోత్తరము-30**
ప్ర) రక్షణను పరిశుద్ధులో వెతుకుతున్న వారు లేదా
తమలో వెతుకుతున్న వారులేదా వేరే చోట రక్షణ కొరకై చూస్తున్న వారు కేవలం యేసును ఏకైక రక్షకునిగా నిజంగా నమ్ముచున్నారా?
స) లేదు,
వారు ఆయన వారమని గొప్పలు చెప్పుకున్నప్పటికీ,
వారి క్రియల ద్వారా వారు ఏకైక రక్షకుడైన యేసును తిరస్కరిస్తున్నారు[1].
నిజమైన విశ్వాసం ఉన్నవారు మాత్రమే ఈ రక్షకుడిని అంగీకరిస్తారు, లేదా యేసు సంపూర్ణ రక్షకుడు వారికి కాలేదు, అనే వారి నమ్మకం వారి రక్షణకు తగిన వాటిని అందిస్తుంది.[2]

[1] 1 కొరింథీ 1:12-13; Gal. 5:4

[2] కొలస్సీ. 1:19-20; 2:10; 1 యోహాను 1:7

**ధైవ"దినం"-12**
**ప్రశ్నోత్తరము- 31**
ప్ర) "అభిషిక్తుడు" అని అర్ధం వచ్చునట్లు అతడిని "క్రీస్తు" అని ఎందుకు సంబోధిస్తారు ?
స) ఎందుకనగా ఆయన తండ్రి అయిన దేవుడిచే నియమించబడి,పరిశుద్ధాత్మచే

అభిషేకించబడెను.[1]
మన ప్రధాన ప్రవక్తయూ మరియు గురువుగా ఎంచబడుటకు అభిషేకించబడెను[2]. మన విముక్తికి సంబంధించిన దేవుని రహస్య ప్రణాళిక మరియు చిత్రమును వెల్లడిపరచుటకు అభిషేకించబడెను[3].
మన ఏకైక ప్రధాన యాజకుడు[4], తన శరీర త్యాగము ద్వారా మనలను విడిపించెను[5] మరియు తండ్రితో మన పక్షమున నిరంతరము విజ్ఞాపనము చేయుచున్నాడు;[6]
మరియు మన పరలోకపు ప్రభువు[7] తన వాక్యము మరియు ఆత్మ ద్వారా మనలను పరిపాలించువాడు,
మరియు మనకు అనుగ్రహించబడిన స్వాతంత్రములో మనలను సంరక్షిస్తూ కాపాడేవాడు[8].

1 లూకా 3:21-22; 4:14-19 (యెషయా 61:1); హెబ్రీ 1:9 (కీర్తన 45:7)

2 అపో.కార్య:22 (ద్వితీ18:15)

3 యోహాను1:18; 15:15

4 హెబ్రీ 7:17 (Ps. 110:4)

5 హెబ్రీ. 9:12; 10:11-14

6 రోమా. 8:34; హెబ్రీ. 9:24

7 మత్తయి 21:5 (జెకర్యా. 9:9)

8 మత్తయి 28:18-20; యోహాను 10:28; ప్రకటన 12:10-11

## **ప్రశ్నోత్తరము**- 32

ప్ర) అయితే నీవు క్రైస్తవుడు అని ఎందుకు పిలవబడుతున్నావు?
స) ఎందుకంటే విశ్వాసము ద్వారా నేను క్రీస్తుయందు సభ్యుడను[1] కావున నేను ఆయన అభిషేకంలో కూడా పాలిబాగస్తుడను[2]. ఆయన నామమును ప్రకటించుటకు[3], కృతజ్ఞతాపూర్వక బలిగా నన్ను ఆయనకు సమర్పించుకోవడానికి[4], ఈ జీవితంలో పాపము మరియు అపవాదికి వ్యతిరేకంగా స్వేచ్ఛా మనస్సాక్షితో పోరాడటానికి[5] మరియు ఎప్పటికీ క్రీస్తుతో కలసి ఈ లోకమును పరిపాలించడానికి[6] నేను అభిషేకించబడ్డాను.

1 1 కొరింథీ 12: 12-27

2 అపో.కార్య 2:17 (యోవేలు 2:28); 1 యోహాను 2:27

3 మత్తయి 10:32; రోమా 10: 9-10; హెబ్రీ 13:15

4 రోమా 12: 1; 1 పేతురు 2: 5, 9

5 గలతీ 5: 16-17; ఎఫెసీ 6:11; 1 తిమోతి 1: 18-19

6 మత్తయి 25:34; 2 తిమోతి 2:12

## **దైవ'దినము**'-13

## **ప్రశ్నోత్తరము-33**

ప్ర) మనము కూడా దేవుని బిడ్డలుగా ఉన్నప్పుడు ఆయనను మాత్రమే దేవుని "ఏకైక కుమారుడు" అని ఎందుకు పిలుస్తాము?
స) ఎందుకంటే క్రీస్తు మాత్రమే శాశ్వతమైన, సహజమైన దేవుని కుమారుడు[1]. అయితే మనము క్రీస్తు ద్వారా ఆయన కృప ద్వారా స్వీకరించబడిన దత్తపుత్రులము[2] మాత్రమే.

1 యోహాను 1: 1-3, 14, 18; హెబ్రీ 1

2 యోహాను 1:12; రోమా 8: 14-17; ఎఫెసీ 1: 5-6

**ప్రశ్నోత్తరము**-34

ప్ర) మనము "మన ప్రభువు" అని ఆయనను ఎందుకు అంటాము?

స) ఎందుకంటే- బంగారం లేదా వెండితో కాదు,

కానీ ఆయన విలువైన రక్తంతో[1] మమ్మల్ని విమోచించాడు. పాపము నుండి మరియు అపవాది దౌర్జన్యం నుండి[2], మన శరీరాత్మలను క్రయధనముగా ఆయన సొంతముగా కొనెను[3].

[1] 1 పేతురు 1: 18-19

[2] కొలస్సీ 1: 13-14; హెబ్రీ 2: 14-15

[3] 1 కొరింధీ 6:20; 1 తిమోతి 2: 5-6

***ప్రభువు దినము'- 14***

**ప్రశ్నోత్తరము**- 35

ప్ర) ఆయన "పరిశుద్ధాత్మ వలన గర్భమున ధరింపబడి, కన్యయగు మరియకు జన్మించెను" అను దీని అర్థం ఏమిటి?

స) పరలోక దేవుని కుమారుడు,

ఎవరైతే నిజమైన మరియు పరలోక దేవునిగా ఉండెనో,[1] ఆయనే తనకుతానుగా, పరిశుద్ధాత్మ కార్యము ద్వారా[2], కన్య మరియ యొక్క శరీరరక్తము నుండి[3], నిజమైన మానవునిగా వచ్చెను, తద్వారా ఆయన దావీదు యొక్క నిజమైన వారసుడు కాగలదు[4], కావున ఆయన పాపము తప్ప అన్ని విషయములలో[5] ఆయన సోదరులు మరియు సోదరీమణుల వలె ఆయెను.[6]

[1] యోహాను 1: 1; 10: 30-36; అపో.కార్య 13:33 (కీర్తన 2: 7); కొలస్సీ 1: 15-17; 1 యోహాను 5:20

[2] లూకా 1:35

[3] మత్తయి 1: 18-23; యోహాను 1:14; గలతి 4: 4; హెబ్రీ 2:14

[4] 2 సమూయేలు7: 12-16; కీర్తన 132: 11; మత్తయి 1: 1; రోమ్. 1: 3

[5] హెబ్రీ. 4:15; 7: 26-27

[6] ఫిలేమోను. 2: 7; హెబ్రీ 2:17

**ప్రశ్నోత్తరము**-36

ప్ర) "పరిశుద్ధ గర్భధారన మరియు క్రీస్తు జననము" మీకు ఎలా ప్రయోజనము?

స) ఆయన మన మధ్యవర్తి[1] మరియు దేవుని దృష్టిలో, మన పాపము ద్వారా దాల్చిన గర్భమును ఆయన తన పాపరహిత మరియు పరిపూర్ణ పరిశుద్ధతతో కప్పుతాడు.[2]

[1] 1 తిమోతి 2: 5-6; హెబ్రీ 9: 13-15

[2] రోమా 8: 3-4; 2 కొరింధీ 5:21; గలతీ 4: 4-5; 1 పేతురు1: 18-19

***ప్రభువు దినము'-15***

**ప్రశ్నోత్తరము**-37

ప్ర) "బాధింపబడెను" అనే పదం ద్వారా మీకు ఏమి అర్థమైంది?

స) ఆయన భూమిపై జీవించిన కాలం ముఖ్యంగా చివర దశలో మానవ జాతి పాపానికి వ్యతిరేకంగా వున్న దేవుని కోపమునకు తన శరీరం మరియు ఆత్మను

క్రీస్తు పణంగా పెట్టాడు.[1] ఆ క్రమంలో ఆయన తనను తాను ఏకైక ప్రాయశ్చిత్త బలిగా అర్పించుకొని

బాధనొందెను.[2] తద్వారా ఆయన మన శరీరాత్మలను విడుదల చేయగలడు, నిత్యశిక్ష నుండి మనల్ని తప్పించును[3], మరియు మనకు లాభం దేవుని కృపయు, నీతిని మరియు నిత్య జీవితమును ప్రసాదించెను.4

[1] యెషయా 53; 1 పేతురు 2:24; 3:18

[2] రోమా 3:25; హెబ్రీ 10:14; 1 యోహాను 2: 2; 4:10

[3] రోమా 8: 1-4; గాలతి 3:13

[4] యోహాను 3:16; రోమా 3: 24-26,

**ప్రశ్నోత్తరము**- 38

ప్ర) "పొంతి పిలాతు"న్యాయమూర్తిగా అతను ఎందుకు బాధపడ్డాడు?

స) తద్వారా అతను,
నిర్దోషి అయినప్పటికీ,
భూసంబంధమైన న్యాయమూర్తిచే నిందించబడెను,[1]
మరియు మనపై దేవుని యొక్క కఠినమైన తీర్పు రాకుండ[2] దాని నుండి మమ్మల్ని విడిపించెను.

[1] లూకా 23: 13-24; యోహాను 19: 4, 12-16

[2] యెషయ. 53: 4-5; 2 కొరింథి. 5:21; గలతి 3:13

**ప్రశ్నోత్తరము**-39

ప్ర) ఆయన వేరే విధంగా చనిపోయే బదులు "సిలువ మరణం పొందుట" అనునది భావగర్భితమైనదా?

స) అవును.
దీని ద్వారా ఆయన నా యొక్క శాపాన్ని తన భుజాన వేసుకునెను, ఎందుకనగా సిలువ మరణం దేవుడిచే శాపమైనదిగా ఉన్నది.[1]

[1] గలతి 3: 10-13 (ద్వితీ. 21:23)

***దైవ"దినం"-16***

**ప్రశ్నోత్తరము**- 40

ప్ర) క్రీస్తు ఎందుకు మరణాన్ని అనుభవించాల్సి వచ్చింది?

స) ఎందుకనగా దేవుని న్యాయమునకు మరియు సత్యమునకు ఇది అవసరమైయున్నది:[1]
మన పాపములకు దేవుని కుమారుడి మరణం తప్ప మరేమియూ చెల్లించలేము.[2]

[1] ఆదె 2:17

[2] రోమ. 8: 3-4; ఫిలిప్పీ2: 8; హెబ్రీ 2: 9

**ప్రశ్నోత్తరము-41**

ప్ర) ఆయనను ఎందుకు "పాతిపెట్టిరి"?

స) ఆయన ఖననం సాక్ష్యమిస్తుంది ఆయన నిజముగా మరణించాడు అని.[1]

[1] యెషయ. 53: 9; యోహాను 19: 38-42; అపో.కార్య 13:29; 1 కొరింథీ 15: 3-4

**ప్రశ్నోత్తరము**-42

ప్ర) క్రీస్తు మన కొరకు మరణించినప్పటికీ,
మనం ఇంకా ఎందుకు చనిపోవలెను?
స) మన మరణము మన పాపముల రుణములను తీర్చలేదు[1], బదులుగా అది మన పాపానికి ముగింపునిస్తుంది మరియు నిత్య జీవితంలో మన ప్రవేశపెడుతుంది.[2]

[1] కీర్తన 49: 7

[2] యోహాను 5:24; ఫిలిప్పీ 1: 21-23; 1 థెస్స 5: 9-10

**ప్రశ్నోత్తరము**-43

ప్ర) క్రీస్తు త్యాగం మరియు సిలువ మరణము నుండి మనం ఇంకా ఏమి ప్రయోజనం పొందుతాము ?
స) క్రీస్తు శక్తి ద్వారా మన ప్రాచీన స్వభావం సిలువ వేయబడెను, చనిపోయెను మరియు ఆయనతో సమాధి చేయబడెను[1]
తద్వారా శరీర దురాశలు
ఇకపై మనల్ని ఏలుబడి చేయవు, బదులుగా మన శరీరమును కృతజ్ఞతగా సజీవ యాగముగా ఆయనకు సమర్పించుకొనవలెను[3].

[1] రోమ. 6: 5-11; కొలస్సీ. 2: 11-12

[2] రోమ. 6: 12-14

[3] రోమ. 12: 1; ఎఫెస్సీ 5: 1-2

**ప్రశ్నోత్తరము**-44

ప్ర) "ఆయన పాతాళముకు దిగెను" అని విశ్వాస సూత్రములో ఎందుకు జోడించారు?
స) గాఢమైన భీతి మరియు ప్రలోభాల వ్యతిరేక సమయంలో నాకు భరోసా ఇవ్వడానికి
క్రీస్తు నా ప్రభువు, చెప్పశక్యముగాని వేదన, బాధ మరియు ఆత్మీయ వేదనను అనుభవించడం ద్వారా,
శిలువ మీద అంతకు మునుపే, నరకపు వేదన మరియు హింస నుండి నన్ను విడిపించెను.[1]

1 యెషయ 53; మత్తయి 26: 36-46; 27: 45-46; లూకా 22:44; హెబ్రీ 5: 7-10

***ప్రభువ'దినము'- 17***

**ప్రశ్నోత్తరము**- 45

ప్ర) క్రీస్తు యొక్క పునరుత్థానం మనకు ఏ విధమైన ప్రయోజనము?
స) మొదట, ఆయన పునరుత్థానం ద్వారా ఆయన మరణాన్ని అధిగమించాడు, తద్వారా ఆయన మరణం ద్వారా మనల్ని నీతి న్యాయములలో పాలిభాగస్తులుగా చేసెను.[1]
రెండవది, ఆయన శక్తి ద్వారా మనం కూడా ఇప్పటికే నూతన జీవమునకుకి లేపబడ్డాము.[2]
మూడవది, క్రీస్తు పునరుత్థానం మన ఆశీర్వాదమైన పునరుత్థానమునకు ఖచ్చితమైన మాటగా వున్నది.[3]

[1] రోమా 4:25; 1 కొరింథీ. 15: 16-20; 1 పేతురు 1: 3-5

[2] రోమా 6: 5-11; ఎఫెస్సీ. 2: 4-6; కొలస్సీ 3: 1-4

[3] రోమా. 8:11; 1 కొరింథీ 15: 12-23; ఫిలేమోను. 3: 20-21

***ప్రభువు దినము'-18***

**ప్రశ్నోత్తరము**-46

ప్ర) "ఆయన పరలోకమునకెక్కెను" అని చెప్పుటలో మీ ఉద్దేశ్యం ఏమిటి?

స) ఆ క్రీస్తు, ఆయన శిష్యులు చూచుచుండగా,

భూమి నుండి పరమునకు కొనిపోబడెను[1]

మరియు ఆయన సజీవులకును, మృతులకును తీర్పుతీర్చుటకు మహిమతో తిరిగివచ్చు[2] వరకు

అతను మళ్లీ వచ్చే వరకు మన పక్షమున అక్కడ ఉండెను.[3]

[1] లూకా 24: 50-51; అపో.కార్య: 9-11

[2] అపో.కార్య 1:11

[3] రోమా 8:34; ఎఫెసీ. 4: 8-10; హెబ్రీ: 23-25; 9:24

**ప్రశ్నోత్తరము**- 47

ప్ర) అయితే మనకు వాగ్దానం చేసినట్లు ప్రపంచం అంతం క్రీస్తు మనకు తోడుగా లేడా?[1]

స) క్రీస్తు నిజమైన మానవుడు మరియు నిజమైన దైవము. మానవ స్వభావంలో క్రీస్తు ఇప్పుడు భూమిపై లేడు;[2]

కానీ ఆయన దైవత్వం, మహిమ, దయ మరియు ఆత్మ ద్వారా ఆయన మన నుండి ఎన్నడూ దూరమున లేడు.[3]

[1] మత్తయి 28:20

[2] అపో.కార్య 1: 9-11; 3: 19-21

[3] మత్తయి 28: 18-20; యోహాను 14: 16-19

**ప్రశ్నోత్తరము**-48

ప్ర) ఆయన దైవత్వం ఉన్న ప్రతిచోటా ఆయన మానవత్వం లేనట్లయితే, అప్పుడు క్రీస్తు యొక్క రెండు స్వభావాలు ఒకదానికొకటి భిన్నమైనవా?

స) ఖచ్చితంగా కాదు.

దైవత్వం అనునది పరిమితమైనది కాదు మరియు అది అంతటా ఉంది [1], క్రీస్తు యొక్క దైవత్వం ఖచ్చితంగా మానవత్వపు పరిధిని మించినది, కానీ అదే సమయంలో ఆయన దైవత్వం ఆయన వ్యక్తిత్వముతో ఎపుడూ ఐక్యంగా ఉన్నది.[2]

[1] యిర్మియ 23: 23-24; అపో.కార్య 7: 48-49 (యెషయ 66: 1)

[2] యోహాను 1:14; 3:13; కొలసీ 2: 9

**ప్రశ్నోత్తరాలు-49**

ప్ర. క్రీస్తు యొక్క స్వర్గారోహణ మనకు ఎలా ప్రయోజనం?

స) మొదట, ఆయన మనకు తండ్రి యొద్ద మన పక్షమున విచారణ కర్తగా పరమందు ఉన్నాడు.[1]

రెండవది, పరమందు మనకు మన స్వంత శరీరం ఉన్నది క్రీస్తు మన శిరస్సుగా ఉండెను అనే ఖచ్చితంగా ప్రతిజ్ఞగా మమ్మల్ని ఆయనతో తీసుకొనిపోవును [2].

మూడవది, ఆయన తన ఆత్మను భూమిపై మన కొరకు ఆయన  అందించిన సమన్వయ ప్రతిజ్ఞగా[3], ఆయన పంపెను. ఆ ఆత్మ శక్తి ద్వారా మనము భూసంబంధమైన వాటిని కోరక కానీ పైనున్న వాటికై అనగా క్రీస్తు ఎక్కడ ఉన్నాడో ఆ దేవుని కుడి చేతి వైపున స్థానముకై చూచుచున్నాము.[4]

[1] రోమా. 8:34; 1 యోహాను2: 1

[2] యోహాను14: 2; 17:24; ఎఫ్. 2: 4-6

[3] యోహాను 14:16; 2 కొరింథి. 1: 21-22; 5: 5

[4] కొలస్సీ 3: 1-4

***దైవ'దినము'- 19***

**ప్రశ్నోత్తరము - 50**

ప్ర) "మరియు ఆయన దేవుని కుడిచేతివైపున వైపున కూర్చుండియుండెను" అను తదుపరి పదాలు ఎందుకు ప్రస్తావించారు?

స) ఎందుకనగా ఆయన తన సంఘమునకు శిరస్సు అని చూపించడానికి, క్రీస్తు పరలోకమునకెక్కెను.[1]

ఆయన తండ్రి ఎవని ద్వారా అన్ని విషయాలను అజ్ఞాపించునోఆయనే.[2]

1 ఎఫెసీ. 1: 20-23; కొలస్సీ. 1:18

2 మత్తయి 28:18; యోహాను 5: 22-23

**ప్రశ్నోత్తరము-**51

ప్ర) క్రీస్తు అను ఈ శిరస్సు యొక్క ఈ మహిమ మనకు ఏలాగు ప్రయోజనం?

స) మొదట, అతని పరిశుద్ధ ఆత్మ ద్వారా పరలోకమున నుండి వరములను ఆయన వారిపై కురిపించును[1].

రెండవది, ఆయన శక్తి ద్వారా మనలను భన శత్రువుల నుండి కాపాడును మరియు మమ్మల్ని సురక్షితంగా ఉంచుతాడు[2].

[1] అపో.కార్య 2:33; ఎఫెసీ. 4: 7-12

[2] కీర్తన 110: 1-2; యోహాను 10: 27-30; ప్రకటన 19: 11-16

**ప్రశ్నోత్తరము-** 52

ప్ర) క్రీస్తు మరలా తిరిగి వచ్చి "సజీవులకును మరియు మృతులకు తీర్పుతీర్చుటకు" వచ్చుననునది మిమ్ములను ఏ విధముగా ఆదరించును?

స) అన్ని కష్టాలలో మరియు హింసలో, తలను పైకెత్తి ఎవరైతే ఇప్పటికే నా స్థానంలో నా శాపం తొలగించి నా స్థానములో తనను తాను అర్పించుకొనెనో ఆ నమ్మకమైన న్యాయాధిపతి కొరకు నమ్మకముగా ఎదురు చూస్తున్నాను[1].

క్రీస్తు తన మరియు నా శత్రువులందరినీ పారదోలి నిత్య శిక్షకు అప్పగించును, కానీ నన్ను మరియు ఆయన ఎనుకున్న వారందరినీ తనతోపాటు నిత్యత్వపు ఆనందం మరియు కీర్తి లోనికి తీసుకొనిపోవును.[2]

[1] లూకా 21:28; రోమా8: 22-25; ఫిలిప్పీ3: 20-21; తీతుకు. 2: 13-14

[2] మత్తయి 25: 31-46; 2 థెస్స. 1: 6-10

## ***పరిశుద్ధాత్మ దేవుడు***

**ప్రైవ'దినము'- 20**
**ప్రశ్నోత్తరము-**53
ప్ర) "పరిశుద్ధాత్మ" గురించినది దేనిని మీరు నమ్ముతారు?
స) మొదటిది, ఆత్మ, తండ్రి మరియు కుమారునితో ఉన్నటువంటి పరలోక దేవుడు[1]
రెండవది, ఆ ఆత్మ నాకు కూడా ఇవ్వబడినది[2],కాబట్టి, నిజమైన విశ్వాసం ద్వారా, ఆయన నాకు క్రీస్తు మరియు ఆయనకు కలుగు ఫలములన్నింటిలో నన్ను పాలుపంచుకునేలా చేసెను,[3] అనునది నాకు ఆదరననిస్తుంది[4] మరియు అది ఎల్లపుడూ నాతోనే ఉంటుంది[5].

[1] ఆది 1: 1-2; మత్తయి. 28:19; అపో.కార్య 5: 3-4
[2] 1 కొరిథీ 6:19; 2 కొరింథీ. 1: 21-22; గలతీ. 4: 6
[3] గలతీ. 3:14
[4] యోహాను 15:26; అపో.కార్య 9:31
[5] యోహాను 14: 16-17; 1 పేతురు. 4:14

***ప్రైవ'దినము'- 21***
**ప్రశ్నోత్తరము-54**
ప్ర) "పరిశుద్ధ సార్వత్రిక సంఘము" గురించి ఏమి విశ్వాసిస్తారు?
స) ఆయన ఆత్మ మరియు వాక్కు ద్వారా దేవుని కుమారుడు అని నేను విశ్వసించెదను[1], ఆయన మొత్తం మానవ జాతి నుండి[2], సృష్టి ప్రారంభం నుండి ముగింపు వరకు,[3] నిత్యత్వం కొరకు ఎన్నుకొన్న సంఘం కొరకై వారిని సమకూర్చుతూ, సంరక్షిస్తూ, ఆయన కొరకు కాపాడుచుండెను[4]. మరియు నిజమైన విశ్వాసమందు ఐక్యపరచును[5]. మరియు ఈ సంఘంలో నేను[6], ఎల్లప్పుడూ[7] జీవించుచుండు సభ్యునిగా ఉండెదను.

[1] యోహాను 10: 14-16; అపో.కార్య 20:28;
రోమా 10: 14-17; కొలస్సీ 1:18
[2] ఆది 26: 3b-4; ప్రకటన 5: 9
[3] యెషయ 59:21; 1 కొరింథీ 11:26
[4] మత్తయి 16:18; యోహాను10: 28-30;
రోమా. 8: 28-30; ఎఫెసీ 1: 3-14
[5] అపో.కార్య 2: 42-47; ఎఫెసీ. 4: 1-6
[6] 1 యోహాను 3:14, 19-21
[7] యోహాను 10: 27-28; 1 కొరింథీ 1: 4-9;
1 పేతురు 1: 3-5

**ప్రశ్నోత్తరము-** 55
ప్ర) "పరిశుద్ధుల సహవాసము" నుండి మీరు ఏమి అర్థం చేసుకున్నారు ?
స) మొదటిది, ఈ సహవాసములోని ప్రతి విశ్వాసి
క్రీస్తులో, ఆయన సంపదలలో మరియు వరములలో భాగస్వామ్యం కలిగి ఉండెదరు.[1]
రెండవది, ప్రతి సభ్యుడు విధిగా ఈ వరములను విరివిగా ఇతరుల కొరకై ఉపయోగించుటకు విధించిన కట్టడగా పరిగణించాలి[2].

[1] రోమా. 8:32; 1 కొరింథీ 6:17; 12: 4-7, 12-13; 1 జాన్ 1: 3
[2] రోమా 12: 4-8; 1 కొరింథీ 12: 20-27; 13: 1-7; ఫిలిప్పీ 2: 4-8

**ప్రశ్నోత్తరము-** 56
ప్ర) "పాప క్షమాపణ" గురించి మీరు దేనిని విశ్వాసిస్తారు?
స) నేను దేవునిని విశ్వాసిస్తాను, ఎందుకనగా క్రీస్తు యొక్క సంపూర్ణ బలిదానం వలన నా పాపములను మరలా జ్ఞాపకము చేసుకొనవలసిన ఆవశ్యకత ఇక లేదు[1], లేనట్లైతే నా పాప స్వభావముతో నేను నా జీవితమంతా పోరాడాల్సిన అవసరం ఉండును.[2]
దానికి బదులుగా ఆయన కృప ద్వారా దేవుడు నాకు క్రీస్తు నీతిని ప్రసాదించి తీర్పు నుండి నన్ను శాశ్వతంగా విడిపించెను[3] .
[1] కీర్తన 103: 3-4, 10, 12; మీకా 7: 18-19; 2 కొరింథీ 5: 18-21; 1 యోహాను 1: 7; 2: 2
[2] రోమా 7: 21-25
[3] యోహాను3: 17-18; రోమా. 8: 1-2

***దైవ'దినము'-22***
**ప్రశ్నోత్తరము-**57
ప్ర)"శరీర పునరుత్థానం" ఎలా నిన్ను ఆదరిస్తుంది?
స) నా ఆత్మ మాత్రమే కాదు కానీ నా శరీరం కూడా
ఈ జీవితం తర్వాత వీటికి శిరస్సై వున్న క్రీస్తుతో[1] కూడా తీసుకొనబడి క్రీస్తు శక్తిచే లేపబడి, నా ఆత్మచే ఐక్యపడి క్రీస్తు మహిమ శరీరమువలె మార్చబడతాయి.[2]
[1] లూకా 23:43; ఫిలిప్పీ 1: 21-23
[2] 1 కొరింథీ 15:20, 42-46, 54; ఫిలిప్పీ 3:21;
1 యోహాను 3: 2

**ప్రశ్నోత్తరము-**58
ప్ర) "నిత్య జీవము" కు సంబంధించిన ఈ శీర్షిక మిమ్ములను ఎలా ఆదరిస్తుంది?
స) నేను ఇప్పటికే నా హృదయంలో ఈ పరలోకపు ప్రారంభ ఆనందమును అనుభవిస్తున్నప్పటికి[1], ఈ జీవితం తర్వాత నేను సంపూర్ణ ఆశీర్వాదం పొందుతాను
అవి కన్ను చూడలేదు, చెవి వినలేదు, ఏ మానవ హృదయం ఊహించలేదు: అది నిత్యమూ దేవుని స్తుతించే ఆశీర్వాదం.[2]
[1] రోమా. 14:17
[2] యోహాను 17: 3; 1 కొరింథీ 2: 9

***దైవ'దినము'- 23***
**ప్రశ్నోత్తరము-**59
ప్ర) అయితే, ఇవన్నియు విశ్వసించుట మీకు ఎలాంటి మేలు చేస్తుంది?
స) క్రీస్తులో నేను దేవుని ముందు నీతిమంతుడిని
మరియు నిత్య జీవమునకు వారసుడు.[1]
[1] యోహాను 3:36; రోమా1:17(హెబ్రీ 2: 4);
రోమా5: 1-2

**ప్రశ్నోత్తరము**- 60

ప్ర) దేవుని ముందు మీరు ఎలా నీతిమంతులుగా ఉన్నారు?

స) యేసుక్రీస్తుపై నిజమైన విశ్వాసము ద్వారా మాత్రమే.[1] దేవుని ఆజ్ఞలన్నింటికి వ్యతిరేకంగా ఘోరంగా పాపము చేసినందుకు[2] మరియు ఇంకా ప్రతి దుష్టత్వం వైపు మొగ్గు చూపుతున్నందుకు[3] నా మనస్సాక్షి నన్ను నిందించినప్పటికీ, వాటిలో దేనినీ ఎప్పుడూ ఉంచలేదు, అయినప్పటికీ, నా అర్హత లేకుండా[4], కేవలం ఆయన పరిపూర్ణమైన కృపను[5] దేవుడు నాకు దయచేస్తాడు మరియు క్రీస్తుయందు సంపూర్ణ తృప్తి, నీతి మరియు పరిశుద్ధతను అనుగ్రహించును[6]. నేను ఎన్నడూ పాపం చేయలేదు లేదా పాపినే కాను, మరియు క్రీస్తు విధేయుడిగా ఉన్నట్లుగా నేనును ఆయనకు ఖచ్చితమైన విధేయుడిగా ఉన్నట్లుగా[7], నాకు ఆయన దయచేసెను. నేను చేయాల్సిందల్లా విశ్వాస హృదయంతో ఈ బహుమతిని అంగీకరించడం[8].

[1] రోమా 3: 21-28; గలతి 2:16; ఎఫెసీ 2: 8-9;
ఫిలిప్పీ 3: 8-11

[2] రోమా. 3: 9-10

[3] రోమా 7:23

[4] తీతుకు 3: 4-5

[5] రోమా 3:24; ఎఫెసీ 2: 8

[6] రోమా 4: 3-5 (ఆది 15: 6); 2 కొరింథీ 5: 17-19;
1 యోహాను 2: 1-2

[7] రోమా 4: 24-25; 2 కొరింథీ 5:21

[8] యోహాను 3:18; అపో.కార్య 16: 30-31

**ప్రశ్నోత్తరము**-61

ప్ర) విశ్వాసం ద్వారా మాత్రమే నీవు నీతిమంతుడివి అని మీరు ఎందుకు చెబుతారు?

స) నేను నా విశ్వాసం యొక్క అర్హత దేవుణ్ణి సంతోషపెట్టడం కాదు. కేవలం క్రీస్తు జ్ఞానము, నీతి మరియు పరిశుద్ధత మాత్రమే దేవుని ముందు నన్ను నీతిమంతునిగా చేయును[1], మరియు నేను దీనిని అంగీకరించుటకు మరియు దానిని నాదిగా చేసుకొనుటకు విశ్వాసం ద్వారా కంటే వేరే మార్గం లేదు[2]

[1] 1 కొరింథీ 1: 30-31

[2] రోమా 10:10; 1 యోహాను 5: 10-12

***దైవ'దినము'- 24***

**ప్రశ్నోత్తరము**-62

ప్ర) మన మంచి కార్యములు ఎందుకు దేవుని ముందు ఎందుకు మనలను నీతిమంతులుగా చేయలేవు కనీసం నీతిలో కనీస భాగముగా చేయలేదు?

స) ఎందుకంటే దేవుని తీర్పును ఆమోదించగ నీతి పరిపూర్ణంగా ఉండాలి మరియు ధర్మశాస్త్రమునకు అన్ని కొలమానముగా ఉండాలి[1]. కానీ ఈ జీవితంలో మన ఉత్తమమైన కార్యములు కూడా అసంపూర్ణమైనవి
మరియు పాపమనే మరక కలిగినవి[2].

[1] రోమా 3:20; గలతీ. 3:10 (ద్వితీ. 27:26)

[2] యెషయ 64: 6

**ప్రశ్నోత్తరము-**63

ప్ర) దేవుడు వారికి మంచి కార్యములకు ఈ జీవితంలో మరియు తరువాత ప్రతిఫలం ఇస్తానని వాగ్దానం చేసినప్పుడు మరి మన మంచి కార్యములు ఎలా అర్హత లేనివి అని చెప్పబడింది ? [1]

స) ఈ అర్హత సంపాదించబడలేదు; ఇది కేవలం కృపావరం.[2]

[1] మత్తయి 5:12; హెబ్రీ 11: 6

[2] లూకా 17:10; 2 తిమోతి 4: 7-8

**ప్రశ్నోత్తరము-**64

ప్ర) కానీ ఇది ప్రజలను ఉదాసీనంగా మరియు దుర్మార్గులుగా బోధించదా?

స) లేదు. నిజమైన విశ్వాసం ద్వారా క్రీస్తులోకి అంటుకట్టబడిన వారికి కృతజ్ఞత ద్వారా ఫలాలను ఇవ్వుట అసాధ్యం.[1]

[1] లూకా 6: 43-45; యోహాను15: 5

## • పరిశుద్ధ సంస్కారములు

**దైవ'దినము'-** ***25***

**ప్రశ్నోత్తరము-**65

ప్ర) ఇది విశ్వాసం ద్వారా మాత్రమే మేము క్రీస్తులో అతని ప్రయోజనాలన్నింటిలో భాగస్వామ్యులము: ఆ విశ్వాసం ఎక్కడ నుండి వచ్చింది?

స) పరిశుద్ధాత్మ దానిని మన హృదయాలలో[1] పరిశుద్ధ సువార్తను బోధించడం ద్వారా దయచేయును[2], మరియు పరిశుద్ధ సంస్కారములను ఆదరించుట ద్వారా దానిని నిర్ధారిస్తుంది.[3]

[1] యోహాను 3: 5; 1 కొరింథీ 2: 10-14; ఎఫెసీ 2: 8

[2] రోమా 10:17; 1 పేతురు 1: 23-25

[3] మత్తయి 28: 19-20; 1 కొరింథీ 10:16

**ప్రశ్నోత్తరము-**66

ప్ర) సంస్కారములు అనునవి ఏమిటి?

స) సంస్కారములు బాహ్యముగా కనిపించే పరిశుద్ధ గుర్తులు మరియు ముద్రలు. అవి దేవునిచే మన కొరకై స్థాపించబడ్డాయి. వాటిని మనం ఉపయోగించడం ద్వారా ఆయన మరింత స్పష్టంగా సువార్త యొక్క వాగ్దానం, మరియు వాగ్దాన ముద్రను మనకు అర్థమయ్యేలా చేస్తాడు[1]. మరియు ఇది దేవుని సువార్త యొక్క వాగ్దానం: మన పాపములకు క్షమాపణ మరియు శాశ్వతమైన జీవితాన్ని అందించడానికి క్రీస్తు యొక్క ఒక త్యాగం కారణంగా కృప ద్వారా శిలువపై పరిపూర్ణము చేయబడింది.[2]

[1] ఆది 17:11; ద్వితీ 30: 6; రోమా 4:11

[2] మత్తయి 26:27-28; అపో.కార్య 2:38; హెబ్రీ 10:10

**ప్రశ్నోత్తరము-**67

ప్ర) అప్పుడు వాక్యము మరియు సంస్కారములు రెండూ మన విశ్వాసాన్ని కేంద్రీకరించడానికి ఉద్దేశించబడింది సిలువపై యేసుక్రీస్తు బలి వలని మన రక్షణకు ఏకైక కేంద్రముగా ఉన్నాయా?

స) అవును! సువార్తలలో పరిశుద్ధాత్మ మనకు బోధిస్తుంది మరియు పరిశుద్ధ సంస్కారములు మన సంపూర్ణ రక్షణ సిలువపై మన కొరకు క్రీస్తు చేసిన ఆ త్యాగంపై ఆధారపడి ఉంటుందని నిర్ధారిస్తుంది.[1]

[1] రోమా 6: 3; 1 కొరింథీ 11:26; గలతి 3:27

**ప్రశ్నోత్తరము**-68

ప్ర) క్రొత్త నిబంధనలో క్రీస్తు ఎన్ని సంస్కారములను స్థాపించాడు?

స) రెండు: పరిశుద్ధ బాప్తీస్మం మరియు పరిశుద్ధ ప్రభు భోజనం[1].

[1] మత్తయి 28: 19-20; 1 కొరింథీ 11: 23-26

## • ***పరిశుద్ధ బాప్తీస్మం***

***దైవ'దినము'- 26***

**ప్రశ్నోత్తరము- 69**

ప్ర) పరిశుద్ధ బాప్తీస్మం ఏ విధముగా క్రీస్తు సిలువపై చేసిన త్యాగపు గుర్తును మరియు నమ్మకమును మీకు వ్యక్తిగత మేలుగా ఉండును?

స) ఈ క్రింది విధంగా:

క్రీస్తు ఈ బాహ్య శుద్ధీకరనను స్థాపించెను[1], మరియు దాని ద్వారా వాగ్దానం చేస్తూ ఏలాగున మన శరీరపు మురికిని ఈ నీరు కడిగినట్లు ఖచ్చితముగా ఆయన రక్తము మరియు ఆయన ఆత్మ నా ఆత్మ యొక్క అపవిత్రతను కడిగివేయును,అనగా, నా పాపాలన్నీ కడిగివేయును[2].

[1] అపో.కార్య 2:38

[2] మత్తయి 3:11; రోమా 6: 3-10; 1 పేతురు 3:21

***ప్రశ్నోత్తరము- 70***

ప్ర) "క్రీస్తు రక్తము మరియు ఆత్మతో కడుగబడుట" దీని అర్థం ఏమిటి?

స) క్రీస్తు రక్తంతో కడగడం అంటే దేవుడు తన కృప ద్వారా మన పాపాలను క్షమించాడు మరియు క్రీస్తు రక్తము కారణంగా సిలువపై ఆయన చేసిన త్యాగము మన కొరకు కుమ్మరించబడింది.[1]
క్రీస్తు ఆత్మతో కడగడం అంటే పరిశుద్ధాత్మ మనలో పునరుద్ధరించబడింది మరియు క్రీస్తునందు సభ్యులుగా మమ్మల్ని పరిశుద్ధపరిచెను, తద్వారా మరింతగా పాపాములో మరణించి పరిశుద్ధమైన మరియు నిందలేని జీవితాలను గడపవలెను[2].

[1] జెకర్యా 13: 1; ఎఫెసీ్స1 : 7-8; హెబ్రీ 12:24;
1 పేతురు 1: 2; ప్రకటన 1: 5

[2] యెహెజ్కేలు 36: 25-27; యోహాను 3: 5-8;
రోమా 6: 4; 1 కొరింథీ 6:11; కొలస్సీ 2: 11-12

***ప్రశ్నోత్తరము***-71

ప్ర) నీటితో బాప్తీస్మం ద్వారా మనము ఆయన రక్తము మరియు ఆత్మతో ఖచ్చితంగా కడుగుతాము అని క్రీస్తు ఎక్కడ వాగ్దానం చేస్తాడు?

స) బాప్తీస్మపు క్రమంలో, ఆయన చెప్పినది:

"కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి".[1]

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును."[2]
ఈ వాగ్దానం బాప్తీస్మము గూర్చి చెప్పబడిన ప్రతిసారీ పునరావృతమయినది.
తీతుకు 3: 5
" పునర్జన్మ సంబంధమైన(పునఃస్థితిస్థాపన సంబంధమైన) స్నానము"[3] మరియు పాపములను కడిగివేసికొనుట.[4]

[1] మత్తయి 28:19

[2] మార్కు16:16

[3] తీతు 3: 5

[4] అపో.కార్య:16

***దైవ'దినము'-27***

**ప్రశ్నోత్తరము-72**

ప్ర) నీటితో బాహ్యంగా కలుగుట ద్వారా స్వయంగా పాపాలను కడుగబడతాయా?
స) లేదు, యేసు క్రీస్తు రక్తము మరియు పరిశుద్ధాత్మ మాత్రమే అన్ని పాపాల నుండి మమ్మల్ని పవిత్రపరచును.1

[1] మత్తయి 3:11; 1 పేతురు 3:21; 1 యోహాను 1: 7

**ప్రశ్నోత్తరము-73**

ప్ర) పరిశుద్ధాత్మ ఎందుకు బాప్తీస్మమును పునర్జన్మ సంబంధమైన స్నానము మరియు పాపములను కడిగుట అని పిలుస్తుంది?
స) ఈ మాటలకు దేవునికి మంచి కారణం ఉన్నది.
మొదటగా, నీరు శరీరం నుండి మురికిని తీసివేసినట్లే క్రీస్తు రక్తం మరియు ఆత్మ మన పాపాలను తొలగిస్తాయి అని దేవుడు మనకు అది నేర్పించాలనుకుంటున్నాడు[1].
కానీ మరింత ముఖ్యమైనది,దేవుడు ఈ గుర్తుల ద్వారా మరియు ఆయన వాగ్దానము ద్వారా మనకు భరోసా ఇవ్వాలనుకుంటున్నాడు, అది మనము నిజముగా మన శరీరాలు భౌతికంగా నీటితో కడుగు రీతిగా మన పాపాలను ఆత్మీయముగా కడుగబడును.[2]

[1] 1 కొరింథీ 6:11; ప్రకటన 1: 5; 7:14

[2] అపో.కార్య 2:38; రోమా 6: 3-4; గలతీ 3:27

**ప్రశ్నోత్తరము-74**

ప్ర) చిన్న పిల్లలుకూడా బాప్తీస్మము పొందవలెనా?
స) అవును.
పిల్లలు అలాగే పెద్దలు
దేవుని నిబంధన మరియు ఆయన జనములో చేర్చబడ్డారు,[1] మరియు వారు పెద్దల కంటే తక్కువ కాదు క్రీస్తు రక్తం ద్వారా పాపం నుండి రక్షణను వాగ్దానం చేయబడినవారు, మరియు పరిశుద్ధాత్మ వారిలో విశ్వాసాన్ని అందించును.[2] కాబట్టి బాప్తీస్మము ద్వారా, ఈ ఒడంబడిక యొక్క చిహ్నం, వారు కూడా క్రైస్తవ సంఘములో చేర్చబడాలి మరియు అవిశ్వాసుల యొక్క పిల్లల నుండి వేరుగా కనఫడవలెను.[3]
ఇది పాత నిబంధనలో సున్నతి ద్వారా జరిగింది,[4] కొత్త నిబంధనలో బాప్తీస్మము ద్వారా భర్తీ చేయబడింది.[5]

[1] ఆది 17: 7;  మత్తయి 19:14
[2] యెషయ  44: 1-3;  అపో.కార్య 2: 38-39;  16:31
[3] అపో.కార్య 10:47;  1 కొరింథీ 7:14
[4] ఆది 17: 9-14
[5] కొలస్సీ 2: 11-13

## • *పరిశుద్ధ ప్రభుని భోజనం*

***ద్రైవ'దినము'- 28***
**ప్రశ్నోత్తరము-75**
ప్ర) పరిశుద్ధ ప్రభుని భోజనం శిలువపై క్రీస్తు చేసిన త్యాగం మరియు అతని అన్ని ఫలములలో పాలిభాగస్తులని మీకు గుర్తు చేయుచు మరియు హామీ ఎలా ఇస్తుంది ?
స) క్రీస్తు నాకు మరియు విశ్వాసులందరికీ ఈ విధంగా ఆజ్ఞాపించాడు: ఈ విరువబడిన రొట్టె తినుటయు మరియు ఈ పాత్రలోనిది త్రాగుటయు ఆయనను జ్ఞాపకము చేసుకొనుటయే అని ఆజ్ఞాపించాడు[1].

మొదటది,
ఖచ్చితంగా నేను నా కళ్ళతో చూసిన రీతిగా
ప్రభువు రొట్టె నాకొరకై విరువబడెను మరియు పాత్ర నాతో కూడా ఇవ్వబడెను,
కాబట్టి ఖచ్చితంగా
ఆయన శరీరం నాకొరకై శిలువ మీద విరువబడెను మరియు ఆయన రక్తము నా కొరకై కార్చబడెను.

రెండవది,
ఇచ్చువారి చేతి నుండి నేను అందుకొని మరియు నా నోటితో రుచి చూచిన ప్రభువు యొక్క రొట్టె మరియు పాత్ర నాకు క్రీస్తు యొక్క శరీరము మరియు రక్తము యొక్క ఖచ్చితమైన గుర్తులు ఇవ్వబడ్డాయి.

కాబట్టి ఖచ్చితంగా ఆయన శాశ్వతమైన జీవితం కొరకు ఆయన సిలువ వేయబడిన శరీరం మరియు కార్చిన రక్తముతో నా ఆత్మను పోషించును మరియు సేదదీర్చును.

[1] మత్తయి  26: 26-28;  మార్కు14: 22-24;
లూకా 22: 19-20;  1 కొరింథీ 11: 23-25

**ప్రశ్నోత్తరము-76**
ప్ర) "సిలువ వేయబడిన క్రీస్తు శరీరాన్ని తినుటయు
మరియు అతని కార్చిన రక్తమును త్రాగుట"; దీని అర్థం ఏమిటి?
స) దీని అర్థం, పాప క్షమాపణ మరియు నిత్యజీవం పొందడానికి క్రీస్తు యొక్క బాధను మరియు మరణమును విశ్వాస హృదయముతో అంగీకరించాలి.[1]

కానీ ఇది మరింత అర్థవంతమైనది.

క్రీస్తులో మరియు మనలో నివసించే పరిశుద్ధాత్మ ద్వారా,
క్రీస్తు పవిత్ర శరీరముకు మనము మరింతగా ఐక్యం అవుతాము.[2]
అందువలన, అతను పరలోకములో ఉన్నప్పటికీ[3] మరియు మనము భూమిపై ఉన్ననూ, మనము ఆయన మాంసములో మాంసము మరియు ఆయన ఎముకలలో ఎముకగా ఉన్నాము.[4]
మరియు మనం ఎప్పటికీ జీవిస్తూ మరియు మన శరీరంలోని అవయవాలు ఏ విధముగా ఒకే ఆత్మలో భాగమై ఉన్నాయో మనమునూ ఒకే ఆత్మ ద్వారా పరిపాలించబడుతున్నాము.[5]

[1] యోహాను 6:35, 40, 50-54

[2] యోహాను 6: 55-56; 1 కొరింథీ 12:13

[3] అపో.కార్య 1: 9-11; 1 కొరింథీ 11:26; కొలస్సీ 3: 1

[4] 1 కొరింథీ 6:15-17; ఎఫెసీ 5: 29-30;
1 యోహాను 4:13

[5] యోహాను 6: 56-58; 15: 1-6;
ఎఫెసీ 4: 15-16; 1 యోహాను 3:24

**ప్రశ్నోత్తరము- 77**

ప్ర) విశ్వాసులను ఆయన శరీరం మరియు రక్తంతో పోషించుటకు, సేదదీర్చుటకు తప్పకుండా ఈ విరువబడిన రొట్టెను తినుచు మరియు ఈ పాత్రలోనిది తాగవలెనని క్రీస్తు ఎక్కడ వాగ్దానం చేస్తాడు?
స)
• ప్రభువు చివరి రాత్రిభోజన సంసా సంస్కారములో:
"ప్రభువైన యేసు తాను అప్పగింప బడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞ తాస్తుతులు చెల్లించి దానిని విరిచియిది మీకొరకైన నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను.
ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొనియీ పాత్ర నా రక్తమువలననైన క్రొత్తనిబంధన; మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్లనన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను.
మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగు నప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచు రించుదురు."[1]

• ఈ వాగ్దానమును పౌలు తన మాటలలో పునరావృతం చేశాడు:
"మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకొను టయేగదా? మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలుపుచ్చుకొనుటయేగదా? మన మందరము ఆ యొకటే రొట్టెలో పాలుపుచ్చుకొనుచున్నాము; రొట్టె యొక్కటే గనుక అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము".[2]

[1] 1 కొరింథీ 11: 23-26

[2] 1 కొరింథీ 10: 16-17

{NRSV లేఖనములో "విరువబడెను" అనే పదం కనిపించదు, కానీ ఇది హైడెల్‌బర్గ్ ప్రశ్నావళి యొక్క అసలు జర్మన్ భాషలో ఉన్నది.}

***ప్రైవ'దినము'-29***

**ప్రశ్నోత్తరము-78**

ప్ర) రొట్టె మరియు ద్రాక్షరసము క్రీస్తు యొక్క నిజమైన శరీరం మరియు రక్తముగా కాగలవా?
స) కాదు.
బాప్తీస్మము యొక్క నీరు పాపములను కడుగు రీతిని, క్రీస్తు రక్తము స్వయంగా మార్చబడదు, కానీ ఇది ఈ విషయాలలో కేవలం దైవిక గుర్తుగా మరియు వాగ్దానముగా ఉన్నది.[1] పరిశుద్ధ సంస్కార స్వభావం మరియు భాషకు అనుగుణంగా,[2] దీనిని క్రీస్తు శరీరం అని ఉచ్చరించినపటికీ,[3] ప్రభుని భోజనములోని ఈ పరిశుద్ధ రొట్టె క్రీస్తు యొక్క శరీరం కాలేదు.[4]

[1] ఎఫెసీ్స 5:26; తీతుకు 3: 5

[2] ఆది 17: 10-11; నిర్గమ 12:11, 13;
1 కొరింథీ 10: 1-4

[3] మత్తయి 26: 26-29

[4] 1 కొరింథీ 10: 16-17; 11: 26-28

**ప్రశ్నోత్తరము-79**

ప్ర) క్రీస్తు ఎందుకు రొట్టెను తన శరీరం అని మరియు పాత్రను తన రక్తమని లేదా నూతన నిబంధన అను రక్తము అని అనెను మరియు పౌలు క్రీస్తు శరీరంలో మరియు రక్తంలో పాలిభాగస్తులను పదాలను ఎందుకు ఉపయోగించెను?
స) ఈ మాటలకు క్రీస్తుకు చక్కని కారణం ఉంది.
అతను మాకు అది నేర్పించాలనుకుంటున్నాడు
రొట్టె మరియు ద్రాక్షరసము తాత్కాలిక జీవితాన్ని పోషించినట్లే, ఆయన సిలువ వేయబడిన శరీరం మరియు కార్చిన రక్తం నిత్యజీవము కోసం మన ఆత్మలకు నిజమైన ఆహారం మరియు పానీయము.[1]
కానీ మరింత ముఖ్యమైనది, ఈ కనిపించే గుర్తులు మరియు ప్రతిజ్ఞ ద్వారా ఆయన మనకు భరోసా ఇవ్వాలనుకుంటున్నాడు,మనము పరిశుద్ధాత్మ పని ద్వారా,ఆయన నిజమైన శరీరం మరియు రక్తంలో భాగస్వామ్యం చేయుటకు మన నోరు ఆయనను ఈ పరిశుద్ధ రొట్టె మరియు ద్రాక్ష రసము అను గురుతును ఆయనను జ్ఞాపకం చేసుకొనుటకు స్వీకరించాము.[2]
మరియు అతని బాధ మరియు విధేయత అంతా
ఖచ్చితంగా మనది, ఆయన మన కొరకు బాధపడి
మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసెను.[3]

[1] యోహాను 6:51, 55

[2] 1 కొరింథీ 10: 16-17; 11:26

[3] రోమా. 6: 5-11

***దైవ'దినము'- 30***

**ప్రశ్నోత్తరము**-80*

ప్ర) రోమన్ కాథలిక్ ఆరాధన(పూజ) నుండి ప్రభువు భోజనం ఏ వ్యత్యాసం ఉంటుంది?
స) ప్రభువు భోజనం మనకు ప్రకటిస్తుంది;

ఆయన స్వయంగా సిలువపై ఒకేసారి అర్పించిన, యేసు క్రీస్తు యొక్క త్యాగము ద్వారా మన పాపములన్నియూ పూర్తిగా క్షమించబడ్డాయి.[1]

ఇది కూడా ప్రకటించింది;

తన నిజ శరీరంతో ఎవరు ఇప్పుడు తండ్రి కుడి వైపున[3] పరలోకమందు ఉన్నాడో ఎక్కడ మనము ఆయనను ఆరాధించాలని[4] అతను కోరుకుంటాడో ఆ క్రీస్తుకు మనలను పరిశుద్ధాత్మ అంటుకడుతుంది,[2]

[కానీ ఆరాధన(పూజ) యాజకుల ద్వారా క్రీస్తు నిత్యము మనకు అర్పించబడకపోతే నిత్యము జ్ఞాపకం చేసుకొనబడకపోయినయెడల క్రీస్తు యొక్క శ్రమల వలన సజీవులకు మరియు మృతుల పాపాలు క్షమించబడవు అని బోధిస్తుంది.

ఇది కూడా బోధిస్తుంది

క్రీస్తు శారీరకముగా రొట్టె మరియు ద్రాక్షరసము రూపమున వున్నాడు. ఇక్కడ క్రీస్తు ఈ రూపమున ఆరాధింపబడును.
అందువలన ఈ ఆరాధన ప్రాథమికంగా యేసు క్రీస్తు యొక్క ఒక త్యాగం మరియు బాధ తిరస్కరణ తప్ప మరొకటి కాదు మరియు ఖండించదగిన విగ్రహారాధన.]

[1] యోహాను19:30; హెబ్రీ 7:27; 9:12, 25-26; 10: 10-18
[2] 1 కొరింథీ 6:17; 10: 16-17
[3] చట్టాలు 7: 55-56; హెబ్రీ 1: 3; 8: 1
[4] మత్తయి 6: 20-21; యోహాను 4: 21-24;
ఫిలిప్పీ 3:20; కొలస్సీ 3: 1-3

{ప్రశ్నోత్తరములు మొదటి ముద్రనా ప్రతి నుండి **ప్రశ్నోత్తరము** 80 పూర్తిగా లేదు, కానీ రెండవ ఎడిషన్‌లో తక్కువగా ఉంది. ఇక్కడ ఇవ్వబడిన అనువాదం మూడవ ముద్రనా ప్రతి యొక్క విస్తృత అనువాదం.

1998 నుండి సినాడ్ కి వచ్చిన ఆదేశానికి ప్రతిస్పందనగా, క్రిస్టియన్ రిఫార్మ్డ్ సంఘ అంతర్గత సంఘ సంబంధ బృందం ప్రశ్నోత్తరము-80 మరియు రోమన్ కాథలిక్ పూజ లేదా ఆరాధనపై అధ్యయనం నిర్వహించింది. ఈ అధ్యయనం ఆధారంగా, సినోడ్ 2004 **ప్రశ్నోత్తరము** 80 ని ఇప్పుడు మా ఒప్పుకోలులో భాగంగా నిర్వహించలేము. " సినాడ్ 2006 ఆదేశాలు **ప్రశ్నోత్తరము** 80 హైడెల్‌బర్గ్ ప్రశ్నావళి యొక్క CRC యొక్క వచనంలోనే ఉన్నాయి, కానీ చివరి మూడు పంక్తులు నేటి రోమన్ కాథలిక్ సంఘం యొక్క అధికారిక బోధన మరియు అభ్యాసాన్ని ఖచ్చితంగా ప్రతిబింబించవని మరియు ఇకపై ఒప్పుకోలు కావు అని సూచించడానికి CRC సభ్యులు బ్రాకెట్లలో ఉంచియున్నారు.
అమెరికాలోని రిఫార్మ్డ్ సంఘం మొదటి అసలైన పూర్తి ప్రతిని కలిగి ఉంది, రోమన్ కాథలిక్ సంఘం ప్రస్తుత వైఖరిని కచ్చితంగా వివరించ లేని చారిత్రక సందర్భంలో ప్రశ్నావళి వ్రాయబడింది.}

**ప్రశ్నోత్తరము-81**

ప్ర) ప్రభువు బల్ల యొద్దకు ఎవరు రావాలి ?
స) వారి పాపాల కారణంగా తమపై తాము అసంతృప్తి కలిగియున్నవారు, కాని క్రీస్తు శ్రమ మరియు మరణం ద్వారా వారి పాపాలు క్షమించబడ్డాయి మరియు వారి మిగిలిన బలహీనతలను కప్పును అని ఎవరు విశ్వసిస్తారో మరియు ఎవరు వారి విశ్వాసాన్ని బలోపేతం చేసుకొనుటకు మరియు మెరుగైన జీవితాన్ని గడపడానికి మరింత ఎక్కువగా కోరుకుంటారో వారు.
వేశదారులు మరియు పశ్చాత్తాపం లేని వారు వారి పైకి తీర్పుకై వారు వాటిని తినవచ్చు మరియు

త్రాగవచ్చు).[1]
[1] 1 కొరింథీ 10: 19-22;  11: 26-32

**ప్రశ్నోత్తరము-82**
ప్ర)  వారు ఏమి ప్రకటించారో, ఎలా జీవిస్తున్నారో మరియు వారు అవిశ్వాసులు మరియు దైవభక్తి లేనివారు అని ప్రభువు భోజనము కొరకు ఒప్పుకోవాలా?
స) లేదు, అది దేవుని నిబంధనను అగౌరవపరుస్తుంది
మరియు మొత్తం సంఘముపై దేవుని ఉగ్రతను కిందికి రప్పించును.[1] కాబట్టి, క్రీస్తు మరియు ఆయన అపొస్తలుల సూచనల ప్రకారం క్రైస్తవ సంఘం అటువంటి వ్యక్తులను మినహాయించాల్సిన బాధ్యత కలిగి ఉంది, వారు తమ జీవితాలను సంస్కరించే వరకు రాజ్యం యొక్క తాళపుచెవిని అధికారికంగా ఉపయోగించవలెను
[1] 1 కొరింథీ 11:17-32; కీర్తన 50: 14-16;
యెషయ 1: 11-17

***దైవ'దినము'*-31**
**ప్రశ్నోత్తరము-83**
ప్ర) రాజ్యం యొక్క తాళపుచెవి ఏమిటి?
స) పరిశుద్ధ సువార్త బోధన మరియు పశ్చాత్తాపము వైపు క్రైస్తవ క్రమశిక్షణ. ఈ రెండూ విశ్వాసులకు పరలోకరాజ్యాన్ని తెరవండి
మరియు అవిశ్వాసులకు దానిని మూసివేయండి.[1]
[1] మత్తయి  16:19; యోహాను 20: 22-23

**ప్రశ్నోత్తరము**-84
ప్ర) పరిశుద్ధ సువార్తను ప్రకటించడం మరియు పరలోక రాజ్యాన్ని తెరిచి, మూసివేయుట ఎలా?
స)  క్రీస్తు ఆజ్ఞానుసారముగా:
ప్రచురించుట మరియు బహిరంగంగా ప్రకటించుట ద్వారా పరలోకరాజ్యం తెరవబడింది. విశ్వాసులందరికీ, ప్రతి ఒక్కరికి, నిజమైన విశ్వాసంతో వారు సువార్త వాగ్దానాన్ని నిరంతరం అంగీకరించినంత తరచుగా, దేవుడు, క్రీస్తు యోగ్యత కారణంగా, వారి పాపములన్నింటినీ నిజంగా క్షమించును.
పరలోకరాజ్యం మూసివేయబడింది, అయితే, ప్రచురించుట మరియు బహిరంగంగా ప్రకటించడం ద్వారా మూసివేయబడింది. అవిశ్వాసులు మరియు వేషధారులు పశ్చాత్తాపపడనంత కాలం,దేవుని కోపం మరియు శాశ్వతమైన తీర్పు వానిపైకి వచ్చును.
దేవుని తీర్పు, ఈ జీవితంలో మరియు రాబోయే జీవితంలో కూడా, ఈ సువార్త సాక్ష్యం ఆధారంగా ఉంటుంది.[1]
[1] మత్తయి 16:19; యోహాను 3: 31-36;  20: 21-23

**ప్రశ్నోత్తరము-85**
ప్ర) క్రైస్తవ క్రమశిక్షణను బట్టి పరలోక రాజ్యం ఎలా
మూసివేయబడును మరియు తెరవబడును?
స) క్రీస్తు ఆజ్ఞానుసారముగా:
క్రైస్తవులు అని పిలవబడే వారు,

క్రైస్తవ బోధనలను ప్రకటించకయు లేదా క్రైస్తవ జీవితాలను గడపకయు మరియు పదేపదే వ్యక్తిగత మరియు ప్రేమపూర్వక సలహాలను త్రోసిపుచ్చుచూ,
వారి తప్పులు మరియు చెడు మార్గాలను వదిలివేయడానికి నిరాకరించుచూ, మరియు సంఘమునకు నివేదించిన తర్వాత, అంటే,
ఆ ప్రయోజనం కోసం సంఘము ద్వారా నియమించబడిన వారు, సంఘం యొక్క హెచ్చరికలకు కూడా ప్రతిస్పందించడంలో విఫలమయ్యారో అలాంటి వ్యక్తులను క్రైస్తవ సంఘం నుండి మినహాయించాలి[1]. వారి నుండి సంఘ సంస్కారములను నిలిపివేయడం ద్వారా దేవుడు వారిని క్రీస్తు రాజ్యం నుండి కూడా మినహాయించును.
అలాంటి వ్యక్తులు, నిజమైన సంస్కరణకు వాగ్దానం చేసినప్పుడు మరియు ప్రదర్శించేటప్పుడు,మళ్లీ క్రీస్తు సభ్యులుగా ఆయన సంఘములో చేర్చాబడును.[2]

[1] మత్తయి 18: 15-20; 1 కొరింథీ 5: 3-5, 11-13;
2 థెస్స 3: 14-15
[2] లూకా 15: 20-24; 2 కొరింథీ 2: 6-11

## • ***<u>మూడవ భాగము: కృతజ్ఞత</u>***

***<u>దైవ'దినము'-32</u>***

**ప్రశ్నోత్తరము-**86

ప్ర) క్రీస్తు కృప ద్వారా మన దుస్థితి నుండి ఏ అర్హత లేకుండను విడుదల చేయబడితిమి, అలాంటప్పుడు మనం మంచి పనులు ఎందుకు చేయాలి?
స) ఎందుకంటే, క్రీస్తు తన రక్తంతో మమ్మల్ని విమోచించాడు, అదేవిధంగా తన ఆత్మ ద్వారా మనల్ని తన స్వరూపంలోకి పునరుద్ధరిస్తూవున్నారు.
తద్వారా ఆయన చేసిన ఉపకారము కొరకు మన జీవితమంతా మనం దేవునికి కృతజ్ఞులమని మనం చూపించవచ్చు,[1]
తద్వారా ఆయన మన ద్వారా మహిమపరచబడవచ్చు[2]
తద్వారా మన విశ్వాసం దాని ఫలాల ద్వారా మనకు నమ్మకం ఇవ్వబడుతుంది,[3]
మరియు తద్వారా మన దైవిక జీవనం వలన మన పొరుగువారిని క్రీస్తుకు సొంతం కాగలరు.[4]
[1] రోమా 6:13; 12: 1-2; 1 పేతురు 2: 5-10
[2] మత్తయి 5:16; 1 కొరింథీ 6: 19-20
[3] మత్తయి 7: 17-18; గలతి 5: 22-24;
2 పేతురు 1: 10-11
[4] మత్తయి 5: 14-16; రోమా 14: 17-19;
1 పేతురు 2:12; 3: 1-2

**ప్రశ్నోత్తరము-** 87

ప్ర) దేవుని వైపు తిరగనివారు, కృతజ్ఞత లేని వారు మరియు పశ్చాత్తాపం లేని మార్గము తప్పిపోయినవారు రక్షింపబడతారా?
స) ఏ విధంగానూ కారు.
పరిశుద్ధ గ్రంధం మనకు చెబుతుంది
అపవిత్ర వ్యక్తి, విగ్రహారాధకుడు, వ్యభిచారి, దొంగ,

అత్యాశగల వ్యక్తి, తాగుబోతు,అపవాది, దోపిడీదారుడు లేదా అటువంటివారు దేవుని రాజ్యమునకు వారసత్వం పొందలేరు.[1]

[1] 1 కొరింథీ 6: 9-10; గలతీ 5: 19-21;
ఎఫెసీ 5: 1-20; 1 యోహాను 3:14

***దైవ'దినము'-33***

**ప్రశ్నోత్తరము- 88**

ప్ర) నిజమైన పశ్చాత్తాపం లేదా మార్చబడుటలో ఏమి ఉన్నది?
స) రెండు విషయాలు:
పాత వ్యక్తిత్వము జీవితమునందు మరణించుట
మరియు క్రొత్త జీవితము వైపు లేపబడుట.[1]

[1] రోమా 6: 1-11; 2 కొరింథీ 5:17;
ఎఫెసీ 4: 22-24; కొలస్సీ 3: 5-10

**ప్రశ్నోత్తరము- 89**

ప్ర) పాత వ్యక్తిత్వము జీవితమునందు మరణించుట అంటే ఏమిటి?
స) పాపము విషయములో నిజమైన పశ్చాత్తాపము కలిగి మరియు పాపమును మరింత ద్వేషిస్తూ దాని నుండి పారిపోవుట.[1]

[1] కీర్తన 51: 3-4, 17; యోవేలు 2: 12-13; రోమా 8: 12-13; 2 కొరింథీ 7:10

**ప్రశ్నోత్తరము- 90**

ప్ర) క్రొత్త జీవితము వైపు లేపబడుట అంటే ఏమిటి?
స) క్రీస్తు ద్వారా దేవునిలో హృదయపూర్వక ఆనందం[1]
మరియు జీవించుటకు దేవుని చిత్తం ప్రకారమైన ప్రతి రకమైన మంచి కార్యము చేయడం ద్వారా ప్రేమ మరియు ఆనందం.[2]

[1] కీర్తన 51: 8, 12; యెషయ 57:15;
రోమా 5:1; 14:17
[2] రోమా 6:10-11; గలతి 2:20

**ప్రశ్నోత్తరము-91**

ప్ర) మంచి పనులు అంటే ఏమిటి?
స) ఇవి మాత్రమే;
నిజమైన విశ్వాసంతో చేసినవి,[1] దేవుని ధర్మశాస్త్రమునకు అనుగుణంగా,[2] మరియు దేవుని మహిమ కొరకు చేయబడినవి,[3] మరియు మన స్వంత అభిప్రాయం మీద లేదా మానవ సంప్రదాయం ఆధారపడినవి కాదు.[4]

[1] యోహాను 15: 5; హెబ్రీ 11: 6
[2] లేవీ. 18: 4; 1 సమూయేలు 15:22; ఎఫెసీ 2:10
[3] 1 కొరింథీ 10:31
[4] ద్వితీ. 12:32; యెషయ 29:13;
యెహెజ్కేలు 20: 18-19; మత్తయి 15: 7-9

## **• పది ఆజ్ఞలు**

***దైవ'దినము'-34***
**ప్రశ్నోత్తరము-92**
ప్ర) దేవుని ధర్మశాస్త్రము ఏమిటి?
స)దేవుడు ఈ ఆజ్ఞలన్నియు వివరించి చెప్పెను.
• **మొదటి ఆజ్ఞ**: నీ దేవుడనైన యెహోవాను నేనే; నేనే దాసుల గృహమైన ఐగుప్తుదేశములోనుండి నిన్ను వెలుపలికి రప్పిం చితిని;నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.
• **రెండవ ఆజ్ఞ**: పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపము నయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు.ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను; నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారులమీదికి రప్పించుచు నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యితరములవరకు కరుణించు వాడనై యున్నాను.
• **మూడవ ఆజ్ఞ**: నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు; యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపువానిని నిర్దోషిగా ఎంచడు.
• **నాల్గవ ఆజ్ఞ**: విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపక ముంచుకొనుము.ఆరు దినములు నీవు కష్ట పడి నీ పని అంతయు చేయవలెను ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతిదినము. దానిలో నీవైనను నీ కుమారుడైనను నీ కుమార్తెయైనను నీ దాసుడైనను నీ దాసియైనను నీ పశువైనను నీ యిండ్లలో నున్న పరదేశి యైనను ఏపనియు చేయ కూడదు. ఆరు దినములలో యెహోవా ఆకాశమును భూమియు సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి, యేడవ దినమున విశ్ర మించెను; అందుచేత యెహోవా విశ్రాంతిదినమును ఆశీర్వదించి దాని పరిశుద్ధపరచెను.
• **ఐదవ ఆజ్ఞ**: నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము.
• **ఆరవ ఆజ్ఞ**: నరహత్య చేయకూడదు.
• **ఏడవ ఆజ్ఞ**: వ్యభిచరింపకూడదు.
• **ఎనిమిదవ ఆజ్ఞ:** దొంగిలకూడదు.
• **తొమ్మిదవ ఆజ్ఞ:** నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు.
• **పదవ ఆజ్ఞ**: నీ పొరుగువాని యిల్లు ఆశింపకూడదు.నీ పొరుగువాని భార్యనైనను అతని దాసునైనను అతని దాసినైనను అతని యెద్దునైనను అతని గాడిదనైనను నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింప కూడదు అని చెప్పెను.[1]
[1] నిర్గమ 20: 1-17; ద్వితీ 5: 6-21

**ప్రశ్నోత్తరము-93**
ప్ర) ఈ ఆజ్ఞలు ఎలా విభజించబడ్డాయి?
స) రెండు భాగాలుగా.
మొదటిది నాలుగు ఆజ్ఞలు, మనం దేవునికి సంబంధించి ఎలా జీవించాలో నేర్పిస్తుంది.

రెండవది ఆరు ఆజ్ఞలు, మన పొరుగువారికి మనం ఏమి ఋణపడిఉన్నామో మనకు బోధిస్తోంది.[1]

[1] మత్తయి 22: 37-39

**ప్రశ్నోత్తరము- 94**

ప్ర) మొదటి ఆజ్ఞ ద్వారా ప్రభువుకు ఏమి కావాలి?

స) నేను, నా స్వంత రక్షణకు ప్రమాదం కలిగించకుండా
నివారించుటకు అన్ని విగ్రహారాధన,[1] గారడి, మూఢ ఆచారాలు,[2] మరియు పరిశుద్ధులకు లేదా ఇతర జీవులకు[3] ప్రార్థన చేయుటయందు దూరంగా ఉండాలి.
ఏకైక నిజమైన దేవుడిని నాకు బాగుగా తెలుసు,[4]
ఆయనయందు మాత్రమే విశ్వాసముంచాలి,[5] మరియు ప్రతి మంచి విషయం కోసం దేవువైపు చూడాలి,[6]
వినయంగా,[7] మరియు సహనంతో,[8] చూడాలి
మరియు ప్రేమ,[9] భయమును,[10] మరియు దేవునియందు గౌరవం[11] నా హృదయ పూర్వకంగా కలిగి సంక్షిప్తంగా, నేను ఏదైనా వదులుకుని ఏ విధంగానైనా దేవుని చిత్తానికి వ్యతిరేకంగా వుండకూడదు.[12]

[1] 1 కొరింథీ 6: 9-10; 10: 5-14; 1 యోహాను 5:21

[2] లేవి 19:31; ద్వితీయ 18: 9-12

[3] మత్తయి 4:10; ప్రకటన 19:10; 22: 8-9

[4] యోహాను 17: 3

[5] యిర్మియ 17: 5, 7

[6] కీర్తన 104: 27-28; యాకోబు 1:17

[7] 1 పేతురు 5: 5-6

[8] కొలస్సీ:11; హెబ్రీ 10:36

[9] మత్తయి 22:37 (ద్వితీ. 6: 5)

[10] సామెతలు 9:10; 1 పేతురు 1:17

[11] మత్తయి 4:10 (ద్వితీ. 6:13)

[12] మత్తయి 5: 29-30; 10: 37-39

**ప్రశ్నోత్తరము-95**

ప్ర) విగ్రహారాధన అంటే ఏమిటి?

స) విగ్రహారాధన అనేది ఎవరు ఈ లోకములో తనను తాను ఏకైక నిజమైన దేవుని బయలుపరచారో వారి స్థానంలో లేదా వారితో సమానముగా ఒకరు విశ్వాసం కలిగియుండునో అదే విగ్రహారాధన.[1]

[1] 1 దిన 16:26; గలతీ 4: 8-9; ఎఫెసీ 5: 5;
ఫిలిప్పీ 3:19

***దైవ'దినము'-35***

**ప్రశ్నోత్తరము**-96

ప్ర) రెండవ ఆజ్ఞలో మన కొరకు దేవుని చిత్తం ఏమిటి?

స) మనము ఏ విధముగానూ ఏ దేవుని ప్రతిమను చేయకూడదు,[1] ఏ విధముగాను ఎవరినీ పూజించకూడదు అని దేవుని వాక్యంలో ఆజ్ఞాపించబడింది.[2]

[1] ద్వితీ. 4: 15-19; యెషయ 40: 18-25;
అపో.కార్య 17:29; రోమా 1: 22-23

[2] లేవి 10: 1-7; 1 సమూయేలు 15: 22-23;
యోహాను 4: 23-24

**ప్రశ్నోత్తరము- 97**
ప్ర) అయితే మనము అప్పుడు ఏవిదమైన విగ్రహము చేయకూడదు?
స) దేవుడు దృశ్యమానంగా ఎపుడూ కనపడడు మరియూ కనపడలేదు. జీవులు చిత్రీకరించబడినప్పటికీ, దేవుడు అలాంటి చిత్రాలను తయారు చేయడం లేదా కలిగి ఉండడం, ఒకవేళ ఒకరి ఉద్దేశం వారిని ఆరాధించడం లేదా వారి ద్వారా దేవునికి సేవ చేయడం అయితే దేవుడు దానిని నిషేధించాడు.[1]
[1] నిర్గమ 34: 13-14, 17; [2] రాజులు 18: 4-5

**ప్రశ్నోత్తరము-98**
ప్ర) కానీ సంఘములలో విగ్రహమును అనుమతించబడకపోవచ్చు చదువులేనివారి కోసం పుస్తకాల స్థానంలో ఉండవచ్చునా?
స) లేదు, మనం దేవుడి కంటే జ్ఞానముగా ఉండటానికి ప్రయత్నించకూడదు. దేవుడు క్రైస్తవ సమాజాన్ని ఆయన వాక్యము సజీవంగా ప్రకటించడం ద్వారా[1] ఆదేశించాలని కోరుతున్నాడు, మాట్లాడలేని విగ్రహాల ద్వారా కాదు.[2]
[1] రోమా 10: 14-15, 17; 2 తిమోతి 3: 16-17; 2 పేతురు 1:19
[2] యిర్మియ 10: 8; హెబ్రీ 2: 18-20

***దైవ'దినము'-36***
**ప్రశ్నోత్తరము-99**
ప్ర) మూడవ ఆజ్ఞ యొక్క లక్ష్యం ఏమిటి?
స) మనం దేవుని పేరును దూషించకూడదు లేదా దుర్వినియోగం చేయకూడదు. శాపవచనముల ద్వారా,[1] అపరాధం,[2] లేదా అనవసరమైన ప్రమాణములు,[3] లేదా అలాంటి భయంకరమైన పాపాలలో పాలుపంచుకోక మౌనముగా ప్రేక్షకులుగా ఉండట ఉత్తమము.[4] సంక్షిప్తముగా మనము దేవుని పరిశుద్ధ నామాన్ని భక్తి మరియు విస్మయంతో మాత్రమే,[5] ఉపయోగించాలి. తద్వారా మనం సరిగా దేవుని ఒప్పుకొనుచూ,[6] దేవుని ప్రార్థించుచూ,[7] మరియు మన అన్ని మాటలు మరియు క్రియలలో దేవుని మహిమపరచగలము.[8]
[1] లేవి 24: 10-17
[2] లేవి 19:12
[3] మత్తయి 5:37; యాకోబు 5:12
[4] లేవి 5: 1; సామెతలు 29:24
[5] కీర్తన 99: 1-5; యిర్మియ 4: 2
[6] మత్తయి 10: 32-33; రోమా 10: 9-10
[7] కీర్తన 50: 14-15; 1 తిమోతి 2: 8
[8] కొలస్సీ 3:17

**ప్రశ్నోత్తరము-100**
ప్ర) ప్రమాణం చేయడం మరియు శాపవచనముల ద్వారా దేవుని నామమును దూషించడం

నిజముగా అంత తీవ్రమైన పాపమా? దీనిని నిరోధించడానికి మరియు నిషేధించడంలో ఎవరైతే చేయగలిగియు కూడా చేయక సహాయపడని వారిపై కూడా దేవుడు కోపంగా ఉన్నాడు?
స) అవును, నిజముగా.[1]
ఆయన నామమును దూషించడం లేదా దేవుని కోపాన్ని మరింతగా రేపడం కంటే ఏ పాపం గొప్పది కాదు.
అందుకే దేవుడు దానికి మరణశిక్ష విధించాలని ఆజ్ఞాపించాడు.[2]

[1] లేవి 5: 1

[2] లేవి 24: 10-17

***దైవ'దినము'- 37***

**ప్రశ్నోత్తరము-101**

ప్ర) మనం భక్తితో చేయునపుడు దేవుని పేరుతో ప్రమాణము చేయవచ్చా?
స) అవును, ప్రభుత్వం ఆదేశించినప్పుడు,లేదా నిజముగా అవసరమైనప్పుడు, దేవుని మహిమ మరియు మన పొరుగువారి మంచి కొరకు సత్యమును మరియు విశ్వసనీయత నిరూపణకు మరియు ప్రకటించుటకు చేయవచ్చు. అలాంటి ప్రమాణాలు దేవుని వాక్యములో[1] ఆధారపడినవి. మరియు దేవుని ప్రజలు పాత మరియు కొత్త నిబంధనలలో[2] సరిగ్గా ఉపయోగించారు.

[1] ద్వితీ 6:13; 10:20; యిర్మియ 4: 1-2; హెబ్రీ 6:16

[2] ఆది 21:24; యెహోషువ 9:15; 1 రాజులు 1: 29-30; రోమా 1: 9; 2 కొరింథీ 1:23

**ప్రశ్నోత్తరము-102**

ప్ర) మనము కూడా పరిశుద్ధులు లేదా ఇతర జీవుల మీద ప్రమాణము చేయవచ్చా?
స) లేదు.
న్యాయమైన ప్రమాణం అంటే నా నీతిని బట్టి సాక్ష్యమివ్వడానికి మరియు నేను తప్పుగా ప్రమాణం చేస్తే నన్ను శిక్షించడానికి నా హృదయ పూర్తిగా ఎరిగిన ఏకైక దేవుని పిలవడం.[1]
ఏ ప్రాణి కూడా అలాంటి గౌరవమునకు అర్హమైనది కాదు.[2]

[1] రోమా 9: 1; 2 కొరింథీ 1:23

[2] మత్తయి 5: 34-37; 23: 16-22; యాకోబు 5:12

***దైవ'దినము'-38***

**ప్రశ్నోత్తరము-103**

ప్ర) నాల్గవ ఆజ్ఞలో మీ కొరకు దేవుని చిత్తం ఏమిటి?
స) మొదటిది,
సువార్త పరిచర్య మరియు దాని కొరకు విద్య నిర్వహించబడవలెను,[1] మరియు ముఖ్యంగా, విశ్రాంతి పండుగ దినమున,నేను దేవుని ప్రజల సమాజమునకు శ్రద్ధగా హాజరుకావలెను.[2] దేవుని వాక్యము ఏమి బోధిస్తుందో తెలుసుకోవడానికి,[3] సంస్కారములలో పాల్గొనడానికి,[4] దేవుని బహిరంగంగా ప్రార్థించుటకు,[5] మరియు క్రైస్తవ అర్పణలను పేదలకు[6] తీసుకొనిరావుటకు.
రెండవది,
నా జీవితంలో ప్రతిరోజూ నేను నా చెడు మార్గాల నుండి విడుదల పొందుటకు ప్రభువు తన ఆత్మ ద్వారా నాలో తన కార్యము చేయుటకు మరియు ఈ జీవితంలో శాశ్వతమైన సబ్బాతును ప్రారంభించుటకు.[7]

[1] ద్వితీ 6: 4-9, 20-25; 1 కొరింథీ 9: 13-14; 2 తిమోతి 2: 2; 3: 13-17; తీతుకు1: 5

[2] ద్వితీయ 12: 5-12; కీర్తన 40: 9-10; 68:26; అపో.కార్య 2: 42-47; హెబీ 10: 23-25
[3] రోమా 10: 14-17; 1 కొరింథీ 14: 31-32; 1 తిమోతి 4:13
[4] 1 కొరింథీ 11: 23-25
[5] కొలస్సీ 3:16; 1 తిమోతి 2: 1
[6] కీర్తన 50:14; 1 కొరింథీ 16: 2; 2 కొరింథీ 8 & 9
[7] యెషయ 66:23; హెబీ 4: 9-11

***దైవ'దినము'-39***

**ప్రశ్నోత్తరము-104**

ప్ర) ఐదవ ఆజ్ఞలో మీ కొరకు దేవుని చిత్తం ఏమిటి?
స) నా తండ్రి మరియు తల్లికి మరియు నాపై అధికారంలో ఉన్న వారందరికీ నేను గౌరవించడం, ప్రేమించడం మరియు నమ్మకంగా ఉండడం;
వారి మంచి బోధన మరియు క్రమశిక్షణకు నేను సరైన విధేయతతో నన్ను సమర్పించుకుంటాను[1];
మరియు నేను వారి వైఫల్యములను బట్టి సహనంతో ఉండాలి[2]
వారి ద్వారానే దేవుడు మనల్ని పరిపాలించడానికి మనలను ఎన్నుకుంటాడు.[3]

[1] నిర్గమ 21:17; సామెతలు 1: 8; 4: 1;
రోమా 13: 1-2; ఎఫెసీ 5: 21-22; 6: 1-9; కొలస్సీ 3: 18-4:1
[2] సామెతలు 20:20; 23:22; 1 పేతురు 2:18
[3] మత్తయి 22:21; రోమా 13: 1-8; ఎఫెసీ 6: 1-9; కొలస్సీ 3: 18-21

***దైవ'దినము'-40***

**ప్రశ్నోత్తరము-105**

ప్ర) ఆరవ ఆజ్ఞలో మీ కొరకు దేవుని చిత్తం ఏమిటి?
స) నేను నా పొరుగువారిని చులకన చేయడం, ద్వేషించడం, అవమానపరచడం లేదా చంపడం వంటివి చేయను- నా ఆలోచనలు, నా మాటలు, నా రూపము లేదా సంజ్ఞల ద్వారా మరి ఖచ్చితంగా నా వాస్తవ క్రియలు ద్వారా మరియు నేను ఇతరులతో దీనికి పాలివానిగా ఉండను;[1] బదులుగా, నేను ప్రతీకారం తీర్చుకోవాలన్న కోరికను దూరం చేస్తాను. నేను నా విషయంలోనూ హాని లేదా నిర్లక్ష్యంగా ప్రమాదంలో పడను. హత్య ఎప్పటికీ నిరోధించుటకు ప్రభుత్వం కూడా కత్తితో సాయుధమైంది.[4]

[1] ఆది 9: 6; లేవి 19: 17-18; మత్తయి 5: 21-22; 26:52
[2] సామెతలు 25: 21-22; మత్తయి 18:35; రోమా 12:19; ఎఫెసీ 4:26
[3] మత్తయి 4: 7; 26:52; రోమా 13: 11-14
[4] ఆది 9: 6; నిర్గమ 21:14; రోమా 13: 4

**ప్రశ్నోత్తరము-106**

ప్ర) ఈ అజ్ఞ కేవలం హత్యను మాత్రమే సూచిస్తుందా?
స) హత్యను నిషేధించడం ద్వారా దేవుడు హత్య యొక్క మూలాన్ని ద్వేషిస్తాడు అని మనకు బోధిస్తున్నాడు. అసూయ, ద్వేషం, కోపం, ప్రతీకారం[1] అనునవి దేవుని దృష్టిలో వేరువేషంలో ఉన్న హత్య యొక్క రూపాలు.[2]

[1] సామెతలు 14:30; రోమా 1:29; 12:19; గలతీ 5: 19-21; 1 యోహాను 2: 9-11
[2] 1 యోహాను 3:15

**ప్రశ్నోత్తరము-107**
ప్ర) మేము ఏ విధముగానూ ముందు చెప్పిన ఏ రూపంలోను మా పొరుగువారిని హత్య చేయము అనునది సరిపోతుందా?
స) లేదు.
అసూయ, ద్వేషం మరియు కోపాన్ని ఖండించడం ద్వారా మన పొరుగువారిని మనవలే ప్రేమించడం,[1]
సహనము కలిగి, శాంతిని ప్రేమించి, సౌమ్యముగా,
వారి పట్ల దయ, స్నేహపూర్వకంగా,[2]
మనకు సాధ్యమైనంత వరకు కలిగియుంటూ వారిని హాని నుండి కాపాడటము మరియు మన శత్రువులకు సహితము మేలు చేయడం[3] దేవుడు మన నుండి కోరుతున్నాడు.

[1] మత్తయి 7:12; 22:39; రోమా 12:10

[2] మత్తయి 5: 3-12; లూకా 6:36; రోమా 12:10, 18;
గలతి 6: 1-2; ఎఫెసీ 4: 2; కొలస్సీ 3:12; 1 పేతురు 3: 8

[3] నిర్గమ 23: 4-5; మత్తయి 5: 44-45; రోమా 12: 20-21 (సామెతలు 25: 21-22)

**ప్రైవ'దినము'- 41**
**ప్రశ్నోత్తరము-108**
ప్ర) ఏడవ ఆజ్ఞ మనకు ఏమి బోధిస్తుంది?
స) దేవుడు ప్రతీ అపరిశుద్ధను ఖండించును,[1]
అందువలన మనం దానిని పూర్తిగా ద్వేషించవలెను[2]
మరియు వివాహం యొక్క పవిత్ర స్థితిని లోపల లేదా వెలుపల మంచి మరియు పవిత్రమైన జీవితాలను గడపవలెను.[3]

[1] లేవి 18:30; ఎఫెసీ 5: 3-5

[2] యూదా 22-23

[3] 1 కొరింథీ 7: 1-9; 1 థెస్స 4: 3-8; హెబ్రీ 13: 4

**ప్రశ్నోత్తరము-109**
ప్ర) దేవుడు, ఈ ఆజ్ఞలో, వ్యభిచారం వంటి అపకీర్తి పాపములను మాత్రమే నిషేధించాడా?
స) మన శరీరము మరియు ఆత్మలు, పరిశుద్ధాత్మ యొక్క దేవాలయాలు, దేవుడు ఈ రెండింటినీ ఎపుడూ పవిత్రముగా మరియు పరిశుద్ధంగా ఉంచాలని కోరుచున్నాడు. ఇది ఎవరినైనా వారికి ప్రేరేపించవచ్చు[1] అందుకే అన్ని అపవిత్రమైన చర్యలు, చూపులు, మాటలు, ఆలోచనలు లేదా కోరికలను,2 దేవుడు నిషేధిస్తాడు.

[1] 1 కొరింథీ 15:33; ఎఫెసీ 5:18

[2] మత్తయి 5: 27-29; 1 కొరింథీ 6: 18-20;
ఎఫెసీ 5: 3-4

***ప్రైవ'దినము-42***
**ప్రశ్నోత్తరము-**110
ప్ర) ఎనిమిదవ ఆజ్ఞలో దేవుడు ఏమి నిషేధించెను?
స) దేవుడు చట్టం ద్వారా శిక్షార్హమైన, కేవలం దొంగతనం మరియు దోపిడీని మాత్రమే పూర్తిగా నిషేధించడం కాక,[1]

దేవుని దృష్టిలో అన్ని కుతంత్రాలు మరియు మోసాలు మన పొరుగువారి వస్తువులను మన కొరకు ఆశించుట, బలవంతంగా లేదా చట్టబద్ధంగా కనిపించే మార్గాల ద్వారా దొంగతనం[2] అనగా సరిలేని బరువులు, పరిమాణం యొక్క సరికాని కొలతలు, మోసపూరిత క్రయ విక్రయాలు; నకిలీ డబ్బు; అధిక వడ్డీ; లేదా దేవుడు నిషేధించిన ఏవైనా ఇతర మార్గాలు.[3]
అదనంగా దేవుడు అన్ని దురాశలను నిషేధించాడు[4].
మరియు ఆయన బహుమానములను బాధ్యత లేకుండ దుబారా చేయుట.[5]

[1] నిర్గమ 22: 1; 1 కొరింథీ 5: 9-10; 6: 9-10

[2] మీకా 6: 9-11; లూకా 3:14; యాకోబు 5: 1-6

[3] ద్వితీ. 25: 13-16; కీర్తన 15: 5; సామెతలు 11: 1; 12:22; యెహెజ్కేలు. 45: 9-12; లూకా 6:35

[4] లూకా 12:15; ఎఫెసీ 5: 5

[5] సామెతలు 21:20; 23: 20-21; లూకా 16: 10-13

**ప్రశ్నోత్తరము-111**

ప్ర) దేవుడు ఈ ఆజ్ఞలో మీ నుండి ఏమి కోరుతున్నాడు?
స) నా పొరుగువారి మంచి కొరకు నేను చేయగలిగినదంతా చేస్తాను. నాతో ఇతరులు ఎలా వ్యవహరించాలని నేను కోరుకుంటున్నాను, నేను ఇతరులతో అలాగుననే వ్యవహరిస్తాను.
మరియు నేను నమ్మకంగా పని చేస్తాను
కాబట్టి అపుడు నేను అవసరములో ఉన్న వారితో వాటిని పంచుకోగలను.[1]

1 యెషయ 58: 5-10; మత్తయి 7:12; గలతి 6: 9-10; ఎఫెసీ 4:28

***ప్రభువు దినము-43***

**ప్రశ్నోత్తరము-112**

ప్ర) తొమ్మిదవ ఆజ్ఞ యొక్క లక్ష్యం ఏమిటి?
స) ఆ నేను ఎవరికీ వ్యతిరేకంగా ఎప్పుడూ తప్పుడు సాక్ష్యం ఇవ్వకూడదు, ఎవరి మాటలను వక్రీకరించవద్దు,
పుకార్లు లేదా అపవాదులు పుట్టించుట తగదు, అదే విధంగా వినకుండా ఎవరినీ కఠినముగా ఖండించకూడదు.[1]
బదులుగా, న్యాయసభలో మరియు అన్ని చోట్లా,
నేను అబద్ధం మరియు ప్రతి రకమైన మోసమును నివారించాలి;
ఇవన్నియు అపవాది ఉపయోగించే సాధనములు మరియు ఇవి దేవుని యొక్క తీవ్రమైన ఉగ్రతను నాపైకి తీసుకునివచ్చును[2].
నేను సత్యాన్ని ప్రేమించాలి, నిక్కచ్చిగా మాట్లాడవలెను
మరియు దానిని బహిరంగంగా అంగీకరించవలెను.[3]
మరియు నా పొరుగువారి మంచి పేరును కాపాడటానికి నేను చేయగలిగినది నేను చేయగలగాలి.[4]

[1] కీర్తన 15; సామెతలు19: 5; మత్తయి 7:1; లూకా 6:37; రోమా 1: 28-32

[2] లేవి 19: 11-12; సామెతలు 12:22; 13: 5; యోహాను 8:44; ప్రకటన 21: 8a>

[3] 1 కొరింథీ 13: 6; ఎఫెసీ 4:25

[4] 1 పేతురు 3: 8-9; 4: 8

***ప్రభువు దినము- 44***

**ప్రశ్నోత్తరము-113**
ప్ర) పదవ ఆజ్ఞ యొక్క లక్ష్యం ఏమిటి?
స) కనీసం స్వల్పమైన కోరిక లేదా ఆలోచన కూడా
దేవుని ఆజ్ఞలకు విరుద్ధంగా ఒక్కటి కూడా
మన హృదయాలలో ఎప్పుడైనా తలెత్తకూడదు.
బదులుగా, మన హృదయాలతో మనం ఎల్లప్పుడూ పాపాన్ని ద్వేషించాలి మరియు ఏది సరైనదో దానియందు ఆనందించండి[1].
[1] కీర్తన 19: 7-14; 139: 23-24; రోమా 7: 7-8

**ప్రశ్నోత్తరము-114**
ప్ర) కానీ ఈ ఆజ్ఞలను ఖచ్చితంగా పాటించుట ద్వారా వారు దేవుడిగా మారగలరా?
స) లేదు.ఈ జీవితంలో అతి పరిశుద్ధమైన జీవితం కూడా ఈ విధేయత యొక్క చిన్న ప్రారంభం మాత్రమే[1].
ఏదేమైనా, ఖచ్చితమైన ఉద్దేశంతో వారు దేవుని ఆజ్ఞల ప్రకారం జీవించుటను ప్రారంభిస్తారు[2].
[1] ప్రసంగి7:20; రోమా 7: 14-15; 1 కొరింథీ 13: 9; 1 యోహాను 1: 8-10
[2] కీర్తన 1: 1-2; రోమా 7: 22-25; ఫిలిప్పీ 3: 12-16

**ప్రశ్నోత్తరము-115**
ప్ర) ఈ జీవితంలో ఎవరూ ఈ పది ఆజ్ఞలను ఖచ్చితంగా పాటించలేనప్పటికీ దేవుడు వాటిని ఎందుకు ఖచ్చితముగా భోదించాడు?
స) మొదటగా,
తద్వారా మనం ఎంత ఎక్కువ కాలం జీవిస్తామో అంతే అధికముగా మన పాపపు స్థితి మనకు మరింతగా యెరిగి, ఆయన నీతి మరియు క్షమాపణ కొరకై క్రీస్తు వైపు మరింత ఆసక్తిగా చూచుటకు.[1]
రెండవది, కాబట్టి మనం పరిశుద్ధాత్మ దయ కొరకు దేవుడిని ప్రార్థించుటను ఎప్పుడునూ ఆపక,
దేవుని పోలికలోనికి మరింతగా పునరుద్ధరించబడుటకు
ఈ జీవితం ముగిసే వరకు మనము మన లక్ష్యాన్ని చేరుకునేంతవరకు పరిపూర్ణత సాధించువరకు[2]
కష్టపడడాన్ని ఎప్పటికీ ఆపము.
[1] కీర్తన 32: 5; రోమా 3: 19-26; 7: 7, 24-25;
1 యోహాను 1: 9
[2] 1 కొరింథీ 9:24; ఫిలిప్పీ 3: 12-14;
1 యోహాను 3: 1-3

## • *ప్రభువు నేర్పిన ప్రార్థన (ప్రభు ప్రార్థన)*

***ప్రైవ'దినము'-45***
**ప్రశ్నోత్తరము-116**
ప్ర) క్రైస్తవులు ఎందుకు ప్రార్థించాలి?
స) ఎందుకంటే ప్రార్థన దేవుడు మన నుండి కోరుతున్న కృతజ్ఞతలో అత్యంత ముఖ్యమైన భాగం[1].
మరియు దేవుడు నిరంతరం ప్రార్థించే వారికి మరియు మనసులో నిత్యము నిట్టూర్పు రోదనము చేయువారికి మాత్రమే, తన కృప మరియు పరిశుద్ధాత్మను ఇస్తాడు కనుక

ఈ వరముల కోరకై దేవుడిని అడుగుతున్నాము,
మరియు వారి కొరకు దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము.[2]

[1] కీర్తన 50: 14-15; 116: 12-19; 1 థెస్స 5: 16-18

[2] మత్తయి 7: 7-8; లూకా 11: 9-13

**ప్రశ్నోత్తరము-117**

ప్ర)ఎలాంటి ప్రార్థన దేవుడిని సంతోషపెడుతుంది మరియు అది ఆయన వింటాడు?

స) ముందుగా, మనము మన హృదయములో నుండి ప్రార్థించాలి. తన వాక్యంలో మనకు వెల్లడించిన నిజమైన దేవుడిని తప్ప మరొకరిని కాక దేవుడు అజ్ఞాపించిన ప్రతిదానిని అడగవలెను.[1]
రెండవది, మన అవసరమును మరియు దుస్థితిని మనం పూర్తిగా గుర్తెరగాలి, తద్వారా మనం దేవుని గంభీరమైన సన్నిధిలో మనల్ని మనం తగ్గించుకుంటాము[2].
మూడవది, మనం ఈ కదల్చబడని పునాదిపై ఆశ్రయం తీసుకోవాలి: మనకు అర్హత లేకపోయినప్పటికీ,
దేవుడు మన ప్రార్థనను తప్పకుండా వింటాడు
మన ప్రభువైన క్రీస్తు కారణంగా.
దేవుడు తన వాక్యములో దీనిని మనకు వాగ్దానం చేసెను[3].

[1] కీర్తన 145: 18-20; యోహాను 4: 22-24;
రోమా 8: 26-27; యాకోబు 1: 5;1 యోహాను5: 14-15

[2] 2 దిన 7:14; కీర్తన 2:11; 34:18; 62: 8;
యెషయ 66: 2; ప్రకటన 4

[3] దానియేలు 9: 17-19; మత్తయి 7: 8; యోహాను 14: 13-14; 16:23; రోమా. 10:13; యాకోబు 1: 6

**ప్రశ్నోత్తరము-118**

ప్ర) దేనికొరకు ప్రార్థించమని దేవుడు మనకు ఆజ్ఞాపించాడు?

స) ఆధ్యాత్మికంగా మరియు శారీరకంగా మనకు అవసరమైన ప్రతీ విషయము[1], ప్రార్థనలో హత్తుకొనునట్లు మన ప్రభువైన క్రీస్తు స్వయంగా మనకు బోధించాడు.[1]

[1] యాకోబు 1:17; మత్తయి 6:33

**ప్రశ్నోత్తరము-119**

ప్ర) ఈ ప్రార్థన ఏమిటి?

స) పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడునుగాక,
నీ రాజ్యము వచ్చునుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక,
మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము.
మా యెడల అపరాధములు చేసినవారిని మేము క్షమించియున్న ప్రకారము మా అపరాధములు క్షమించుము.
మమ్మును శోధనలోకి తేక కీడు నుండి మమ్మును తప్పించుము.
రాజ్యము, శక్తియు, మహిమయు నిరంతరము నీవైయున్నవి.[1] **

[1] మత్తయి 6: 9-13; లూకా 11: 2-4

• పరలోక ప్రార్థన యొక్క ఈ వచనం న్యూ రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్ నుండి ప్రశ్నోత్తరము యొక్క ఈ ప్రతి NRSV వినియోగానికి అనుగుణంగా ఉంటుంది. చాలా మంది బైబిల్ పండితులు ఇది గ్రీక్

మూల గ్రంథము యొక్క ఖచ్చితమైన అనువాదం అని అంగీకరిస్తారు మరియు పరలోక ప్రార్థన యొక్క మరింత సాంప్రదాయ వచనం వలె వాస్తవంగా అదే అర్థాన్ని కలిగి ఉంటారు. {మత్తయి 6 యొక్క మునుపటి మరియు మెరుగైన లిఖితప్రతులు "రాజ్యం కొరకు మరియు ... ఆమేన్" అనే పదాలను వదిలివేసాయి.}

***ప్రభు'దినము'- 46***

**ప్రశ్నోత్తరము-** 120

ప్ర) దేవునిని "మా తండ్రి" అని పిలవాలని క్రీస్తు మనకు ఎందుకు ఆజ్ఞాపించాడు?

స) మన ప్రార్థనలో ఏది ప్రాథమికంగా ఉండాలో దానిని మనలో మేల్కొలపడానికి, పిల్లలవంటి భక్తి మరియు నమ్మకం కలిగియుండుటకు, ఆ విధంగా క్రీస్తు ద్వారా దేవుడు మన తండ్రి అయ్యాడు. మరియు మన తల్లిదండ్రులు ఈ జీవితంలోని విషయాలను బట్టి మమ్మల్ని ఏలాగున తిరస్కరించరో, మన తండ్రియైన దేవుడు కూడా మనము విశ్వాసంతో ఏమి అడుగుతున్నామో దానిని మనకు ఇచ్చును.[1]

[1] మత్తయి 7: 9-11; లూకా 11: 11-13

**ప్రశ్నోత్తరము- 121**

ప్ర) "పరలోకమందున్న" అను ఈ ఎందుకు పదాలు?

స) ఈ మాటలు దేవుని పరలోక మహిమ భూసంబంధమైనదిగా ఆలోచించకుండా[1], మరియు సర్వశక్తిమంతుడైన దేవుని నుండి మన శరీరం మరియు ఆత్మ అవసరం కొరకు ప్రతిదీ ఆశించకూడదని మనకు బోధిస్తుంది.[2]

[1] యిర్మియ 23: 23-24; అపో.కార్య 17: 24-25

[2] మత్తయి 6: 25-34; రోమా 8: 31-32

***ప్రభు'దినము-****47*

**ప్రశ్నోత్తరము-122**

ప్ర) మొదటి అభ్యర్థన యొక్క భావము ఏమిటి?

స) "నీ నామము పరిశుద్ధపరచబడునుగాక" అంటే:

మిమ్మును నిజంగా తెలుసుకోవడంలో మాకు సహాయపడండి[1] మరియు మిమ్మును మహిమపరచుటకు, కీర్తించుటకు మరియు స్తుతించుటకు, మీ సమస్త కార్యముల కొరకు మరియు వాటి నుండి ప్రసరించే అన్నింటి కొరకు: నీ సర్వశక్తి, జ్ఞానము, కృపయు,న్యాయమును, దయ మరియు సత్యం తెలుసుకొనుట సహాయముచేయుము.[2]

మరియు దీని అర్థం, మా జీవితమంతా మేము ఏమి ఆలోచించెదమో, మాట్లాడెదమో మరియు చేయుదమో మాకు నిర్దేశించండి. తద్వారా మా వల్ల మీ పేరు ఎప్పటికీ దూషించబడదు కానీ ఎల్లప్పుడూ మహిమ మరియు స్తుతించబడును.[3]

[1] యిర్మియ 9: 23-24; 31: 33-34; మత్తయి 16:17; యోహాను 17: 3

[2] నిర్గమ 34: 5-8; కీర్తన 145;యిర్మియ 32: 16-20;

లూకా1:46-55,68-75; రోమా 11: 33-36

[3] కీర్తన 115: 1; మత్తయి 5:16

***ప్రభు'దినము-***48

**ప్రశ్నోత్తరాలు-123**
ప్ర) రెండో అభ్యర్థన యొక్క భావము ఏమిటి?
స) "మీ రాజ్యం వచ్చును గాక" అంటే:
మరింతగా మేము మీకు సమర్పించుకొనులాగున మీ వాక్యము మరియు ఆత్మ ద్వారా మమ్మల్ని పరిపాలించండి.[1] నీ సంఘమును సంరక్షించండి మరియు దానిని అభివృద్ధి చేయండి[2]; అపవాది కార్యములను నాశనం చేయండి; మీకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసే ప్రతి శక్తిని మరియు మీ పరిశుద్ధ వాక్యమునకు వ్యతిరేకంగా వున్న దురాలోచనను నాశనం చేయండి.[3] మీ రాజ్యం పూర్తిగా వచ్చువరకు, సమస్తము నీదగువరకు ఈలాగున జరిగించుము[4].

[1] కీర్తన 119: 5, 105; 143: 10; మత్తయి 6:33
[2] కీర్తన 122: 6-9; మత్తయి 16:18; అపో.కార్య 2: 42-47
[3] రోమా 16:20; 1 యోహాను 3: 8
[4] రోమా 8: 22-23; 1 కొరింథీ 15:28; ప్రకటన 22:17, 20

***ప్రభువ దినము**-49*
**ప్రశ్నోత్తరము- 124**
ప్ర) మూడవ అభ్యర్థన యొక్క భావము ఏమిటి?
స) "మీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు భూమియందును నెరవేరునుగాక" అంటే:
మాకు మరియు ప్రజలందరికీ మా స్వంత ఇష్టాలను తిరస్కరించడానికి మరియు తిరిగి మాట్లాడకుండా మీ చిత్తమునకు కట్టుబడి ఉండుటకు సహాయం చేయండి.
మీ చిత్తము మాత్రమే శ్రేష్ఠమైనది[1].
మేము పిలవబడిన పిలుపుకు తగ్గినట్లు కొనసాగుటకు ప్రతిఒక్కరికి సహాయం చేయండి[2].
ఇష్టపూర్వకంగా మరియు నమ్మకంగా పరలోకములో దేవదూతల వలె వుండునట్లు చేయుము.[3]

[1] మత్తయి 7:21; 16: 24-26; లూకా 22:42;
రోమా 12: 1-2; తీతుకు 2: 11-12
[2] 1 కొరింథీ 7: 17-24; ఎఫెసీ్స 6: 5-9
[3] కీర్తన 103: 20-21

***ప్రభువ దినము**- 50*

**ప్రశ్నోత్తరము**-125
ప్ర) నాల్గవ అభ్యర్థన యొక్క భావము ఏమిటి?
స) "మా అనుదిన ఆహారము నేడు మాకు దయచేయుము" అంటే:
మా భౌతిక అవసరములన్నింటినీ జాగ్రత్తగా చూసుకోండి[1] తద్వారా అన్ని మంచిక విషయములకు మూలం నీవు మాత్రమే అని మాకు తెలియును[2], మరియు అది మా పని మరియు ఆందోళన కాదు లేదా నీ వరములు మీ ఆశీర్వాదం లేకుండా మాకు ఏ మేలు చేయనేరవు.[4]
కాబట్టి జీవులపై మన నమ్మకమును వదిలి, మీ మీద మాత్రమే విశ్వాసము ఉంచుటకు మాకు సహాయం చేయండి.[4]

[1] కీర్తన 104: 27-30; 145: 15-16; మత్తయి 6: 25-34
[2] అపో.కార్య 14:17; 17:25; యాకోబు 1:17
[3] ద్వితీ 8: 3; కీర్తన 37:16;127: 1-2;1 కొరింథీ 15:58

[4] కీర్తన 55:22; 62; 146; యిర్మియ 17: 5-8; హెబ్రీ: 5-6

***ప్రైవ'దినము-51***
**ప్రశ్నోత్తరము- 126**
ప్ర) ఐదవ అభ్యర్థన యొక్క భావము ఏమిటి?
స) "మా ఋణస్తులను మేము మన్నించులాగున,
మా ఋణములను క్షమించుము "అంటే:
క్రీస్తు రక్తము కారణంగా,దీన పాపులమైన మాకు మేము చేసిన ఏ పాపమైనా లేదా నిరంతరం కొనసాగుతున్న చెడుతనమునకు వ్యతిరేకంగా నిలబడవద్దు[1]. మాలోని నీ కృపకు సాక్ష్యంగా, మా పొరుగువారిని క్షమించుచున్న ప్రకారం, మేము పూర్తిగా నిర్ధారించడానికి మమ్మును క్షమించండి.
[1] కీర్తన 51: 1-7; 143: 2; రోమా 8: 1; 1 యోహాను 2: 1-2
[2] మత్తయి 6: 14-15; 18: 21-35

***ప్రైవ'దినము'- 52***
**ప్రశ్నోత్తరము-127**
ప్ర) ఆరవ అభ్యర్థన యొక్క భావము ఏమిటి?
స) “మరియు మమ్మును శోధనలోనికి తేక దుష్టుని నుండి మమ్ము రక్షించుము ”అంటే:
మనము చాలా బలహీనులముగా ఉన్నాము ఒక క్షణం కూడా మనల్ని మనం అదుపుచేయలేము[1],
మరియు మన బద్ధ శత్రువులైన -
అపవాది,[2] లోకము,[3] మరియు మన స్వంత శరీరము[4]
మనపై దాడి చేయుటను ఎప్పుడూ ఆపదు. అందువలన, ప్రభువు మనల్ని పట్టుకొని పరిశుద్ధాత్మ శక్తితో బలంగా చేయును తద్వారా ఈ ఆత్మీయ పోరాటంలో, మనం ఓటమికి పడిపోవు[5]. కానీ మనం పూర్తి విజయాన్ని సాధించే వరకు మన శత్రువులు గట్టిగా మనలను ప్రతిఘటించవచ్చు[6].
[1] కీర్తన 103: 14-16; యోహాను 15: 1-5
[2] 2 కొరిథీ 11:14; ఎఫెసీ్స 6: 10-13; 1 పేతురు 5: 8
[3] యోహాను 15: 18-21
[4] రోమా 7:23; గలతి 5:17
[5] మత్తయి 10: 19-20; 26:41; మార్కు 13:33; రోమా 5: 3-5
[6] 1 కొరింథీ 10:13; 1 థెస్స. 3:13; 5:23

**ప్రశ్నోత్తరము-128**
ప్ర) ఈ ప్రార్థన ముగింపునకు మీ సారాంశం ఏమిటి?
స) రాజ్యమును, శక్తియు, మహిమయు నిరంతరం నీవియై యున్నవి”అంటే: మేము ఈ విన్నపములన్నీ చేశాము ఎందుకంటే, మా సర్వశక్తిమంతుడైన రాజుగా,
మీరు మాకు మంచిని ఇవ్వడానికి మీరు ఎల్లపుడూ సిద్ధంగా ఉన్నారు మరియు దానిని ఇవ్వగల సమర్థులు.[1] కావున నీ పరిశుద్ధ నామమునకు మాత్రమే, మేము కాదు మీకు మాత్రమే యుగయిగములకు మహిమ కలుగునుగాక [2]
[1] రోమా 10:11-13; 2 పేతురు 2:9
[2] కీర్తన 115:1; యోహాను 14:13

**ప్రశ్నోత్తరము**- 129

ప్ర) ఆ చిన్న పదం "ఆమేన్" ఏమి తెలియచేస్తుంది?
స) "ఆమేన్" అంటే:
ఇది నిజంగా మరియు ఖచ్చితంగా ఉండెను గాక!
ఇది నిశ్చయముగా నేను నిజముగా ఆవశ్యకతతో  కోరుచూ ప్రార్థిస్తున్నాను, ఆ నా ప్రార్థన దేవుడు వినెను.[1]

[1] యెషయా 65:24; 2 కొరింథీ 1:20; 2 తిమోతి. 2:13